
# కబీరు సందేశాలు

## 2



రచన :
బ్రహ్మర్షి
తటవర్తి వీరరాఘవరావు

# కబీరు సందేశాలు-2



రచన & ప్రచురణ : బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు

మొదటి ముద్రణ : జనవరి, 2026
ప్రతులు : 2,000

వెల : రూ. 60/-

పుస్తకముల కొరకు :-
**తటవర్తి వీరరాఘవరావు,**
తటవర్తివారి వీధి, భీమవరం - 534 201.
సెల్ : 94901 71853, 9440309812

# తటవర్తి రాజ్యలక్ష్మి గారి రచనలు

| | | |
|---|---|---|
| 1) మరోజన్మ | - | రూ.160/- |
| 2) సాధనలో స్థితులు | - | రూ.80/- |
| 3) జ్ఞానమాల | - | రూ.70/- |
| 4) దత్తాత్రేయుని 24 మంది గురువులు | - | రూ.70/- |
| 5) బుద్ధుని సూక్తులు | - | రూ.70/- |
| 6) జీవిత పరమార్ధం | - | రూ.70/- |
| 7) అవిద్య అంటే? | - | రూ.70/- |
| 8) బుద్ధుని పంచశీలాలు | - | రూ.70/- |
| 9) ఆత్మ జ్ఞానం పొందలేకపోవడానికి కారణం? | - | రూ.70/- |
| 10) మనసుకు వున్న మూడు దోషాలు | - | రూ.60/- |
| 11) గురుపౌర్ణమి విశిష్ఠత | - | రూ.60/- |
| 12) మానవుడు యోగిగా ఎదగాలంటే? | - | రూ.60/- |
| 13) ఏది సరైన సాధన? | - | రూ.60/- |
| 14) పంచకోశాలు | - | రూ.60/- |
| 15) మానవుని కర్తవ్యాలు | - | రూ.50/- |
| 16) చిత్తవృత్తులు ఎలా ఏర్పడతాయి? | - | రూ.50/- |
| 17) ప్రీతి,భీతి, నీతి | - | రూ.40/- |

**తటవర్తి వీరరాఘవరావు, రాజ్యలక్ష్మి గార్ల పుస్తకములు**

**వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనుటకు**

**ఈ QR codesను google lens లో స్కాన్ చేయండి.**

| Telugu Books | English Books | Hindi Books | Kannada Books | Tamil Books |
|---|---|---|---|---|

::1::

**"ఆత్మ తత్వాన్ని తెలుసుకోకుండా జ్ఞానం గురించి కోటి కథలు తెలుసుకున్న ప్రయోజనం లేదు. సూర్యుడు ఉదయించకుండా నక్షత్రాలు చీకటిని పారద్రోలలేవు కదా."**

దీని అర్థం నక్షత్రాలు ఎంతో తేజస్సుతో ఉంటాయి, కాని అవి చీకటిని తొలగించలేవు. చీకటి తొలగాలి అంటే సూర్యుడు ఉదయించాల్సిందే. అలాగే జ్ఞానం గురించి ఎంత తెలుసుకున్నా, విన్నా ఆత్మతత్వం గురించి తెలుసుకోకుండా ఏమి ప్రయోజనం లేదు అన్నారు. అందుచేత ఇప్పుడు మనం ఆత్మ తత్వం గురించి తెలుసుకుందాం.

ముందు తత్వం అంటే? తెలుసుకుందాం.

"తస్య భావః తత్వహః" అన్నారు.

అంటే ఏ స్వభావం లేకపోతే 'తత్వం' అంటారు.

దేన్ని తీసుకున్నా దానికి ఒక స్వభావం ఉంటుంది. ఏ స్వభావం లేకపోతే ఒక వస్తువు వస్తువుగా ఉండదు. దాన్నే తత్వం అంటారు.

ఉదాహరణకు 'ఆత్మ'కు ఏ స్వభావం లేదు. అంటే ఆత్మకు ఏ గుణాలు లేవు, ఏ రూపము లేదు, ఏ ఆకారం లేదు, ఇంద్రియాలతో ఆత్మను తెలుసుకోలేరు, ఆత్మ అంత నిగూఢమైనది. అటువంటి ఆత్మను "తత్వదృష్టితో" చూడాలి. కారణం రంగుంటే తెలుసుకోవచ్చు, రుచి ఉన్నా, వాసన ఉన్నా తెలుసుకోవచ్చు, స్పర్శ ఉన్నా తెలుసుకోవచ్చు, ఏమీ లేని ఆత్మ గురించి తెలుసుకోమన్నారు కబీర్. అందుకే ఆత్మను తత్వ దృష్టితో చూడాలి అంటారు.

కారణం ఆత్మ పూర్ణ సత్యం, పూర్ణ సత్యమే తత్వం. యోగం అంటే పూర్ణత్వంతో కలవడం.

తత్వభోధ అంటే తత్వానికి సంభందించిన అంటే ఆత్మకు సంబంధించిన బోధ. అంటే ఆత్మకు సంభందించిన జ్ఞానం బోధించడం అంటే చెప్పడం.

అందుచేత ఇప్పుడు మనం ఆత్మ అంటే భగవంతుని గురించి అంటే పరబ్రహ్మ గురించి తెలుసుకుందాము.

1. సర్వవ్యాపి :- సకల చరాచర సృష్టి అంతా వ్యాపించి ఉన్నవాడు.
2. స్థానవిశేషం లేనివాడు:- ఒక్క చోటే ఉండే వాడు కాదు.
3. సర్వాంతర్యామి:- సర్వ జీవులలో అంతర్యామిగా ఉన్న వాడు.
4. నిరాకారుడు:- ఆకారం లేని వాడు.
5. అవ్యక్తుడు:- వ్యక్తము కానివాడు. కనిపించని వాడు.
6. ఆకల్పితుడు:- ఆయన రూపాన్ని కల్పించలేరు.
7. నామ రహితుడు:- పేరు లేని వాడు.
8. రూప రహితుడు:- రూపం లేని వాడు.
9. విధేహుడు:- దేహం లేని వాడు, చేతులు పాదాలు లేని వాడు, వస్త్ర, భూషణములు లేని వాడు.
10. శ్రవణ హీనుడు:- చెవులు లేని వాడు, నేత్రాలు లేనివాడు, గోత్రం లేనివాడు.
11. స్వయంసిద్ధుడు:- బాల్య, యవ్వన వార్ధక్యాలతో సంబంధం లేని వాడు.
12. దర్శించ నలవి కానివాడు:- భౌతికమైన కళ్ళతో చూడలేని వాడు.
13. ఇంద్రియా తీతుడు:- ఇంద్రియాలకు అతీతుడు. మానవ ఇంద్రియాలతో తెలుసుకోలేని వాడు. అంటే జ్ఞానేంద్రియాలతో కాని, కర్మేంద్రియాలతో కాని, ఆఖరుకు మనసుతో కానీ తెలుసుకోలేని వాడు.
14. అప్రమేయుడు:- ఉపమానాలు ద్వారా తెలపటానికి వీలు లేని వాడు.
15. నిర్గుణుడు:- గుణములు లేనివాడు.
16. వర్ణ హీనుడు:- కులగోత్రాలు లేనివాడు.
17. నిర్మలుడు:- నిర్మల మైన వాడు, మలినం లేని వాడు.
18. అవ్యయుడు:- క్షీణించని వాడు, నాశనము కానివాడు.
19. అవినాశి:- నాశనం లేనివాడు.

20. చావు పుట్టుకలు లేనివాడు:- ఆరంభము, అంతము లేనివాడు. సృష్టింపబడనివాడు, అంతం చేయలేనివాడు.

21. అనంతుడు:- ఆది, అంతములు లేని వాడు.

22. అపరిమితుడు:- పరిమాణము లేనివాడు.

23. షడూర్మ రహితుడు:- అంటే

   1. జనన, మరణాలు శరీర ధర్మం.
   2. ఆకలి, దప్పికలు ప్రాణధర్మం.
   3. శోక, మోహాలు మనోధర్మం. ఇవన్నీ లేనిదే ఆత్మ అంటే దైవం.

24. రాగద్వేషాలు లేని వాడు:- అనురాగము, ద్వేషం లేని వాడు. శత్రు, మిత్రులు లేనివాడు. అంటే పూజ చేసిన వారిని ఒక రకంగా, చేయని వారిని ఇంకొక రకంగా చూడడనే దాని అర్థం.

25. జగన్నాటక సూత్ర ధారుడు:- ఈ జగత్తు అనే నాటకానికి సూత్రధారుడు.

26. నిశ్చలుడు:- నిశ్చలంగా ప్రకాశిస్తున్న వాడు.

27. సాక్షీభూతుడు:-అన్నిటికీ సాక్షి అయినవాడు. ఎవరి విషయంలో ఆయన తల దూర్చడు.

28. పరిపూర్ణుడు:- పరిపూర్ణంగా నిండి ఉన్న వాడు.

29. కాలాతీతుడు:- కాలానికి అతీతమైనవాడు.

30. అఖండుడు:- ఖండాలుగా లేని వాడు, అంటే అఖండంగా ఉన్నవాడు, ఒక్కటిగా ఉన్న వాడు.

31. అక్షరుడు:- నాశనం లేని వాడు.

32. స్వయం ప్రకాశ మానుడు:- ఒకరి వల్ల ప్రకాశించే వాడు కాదు, స్వయంగా ప్రకాశించే వాడు.

33. ఇచ్ఛ లేనివాడు:- కోరికలు లేని వాడు.

34. క్రియాహీనుడు:- కర్మలు చేయనివాడు.

35. నిష్క్రియుడు:- కర్మలు చేయనివాడు.

36. ఉపాధి హీనుడు:- ఉపచారాలు లేనివాడు.

37. అకల్పితుడు:- ఆకారం కల్పించ లేరు, సృష్టించలేరు.

38. స్వయంభూ:- ఎవరిచేత సృష్టింపబడని వాడు. తనకు తానుగా ఉన్నవాడు. ప్రాణప్రతిష్ట చేయలేరు.

39. ఆది మధ్యాంత రహితుడు:- ఆదిలో ఉండి లేకుండా లేడు, మధ్యలో ఉండి లేకుండా లేడు, చివరిలోకూడా ఉండి లేకుండా ఉండడు. అంటే ఎప్పుడూ ఉండేవాడు.

40. అణువణువు వ్యాపించి ఉన్నవాడు:- ఆయన లేని ప్రదేశం అంటూ ఏదీ లేదు. అటువంటివానికి ఆవాహన, విసర్జనలు చేయలేరు.

41. సకల చరా చర రూపుడు:- సృష్టిలోని చరాలు అంటే చరించే అంటే క్రిమికీటకాలు, పక్షులు, జంతువులు, మానవుల లాంటివి. అలాగే అచరాలు అంటే చరించని అంటే వృక్షాలు, ఖనిజాలు లాంటి రూపాలు కలిగి ఉన్నవాడు. అంటే అన్నిటా, అంతటా వ్యాపించి ఉన్నవాడు.

42. అభోక్త:- భోగిస్తూ వున్నా భోగించని వాడు. చూస్తూవున్నా చూడనట్టు ఉంటాడు.

43. పక్షపాత రహితుడు:- ఏపక్షం వహించని వాడు. అంటే ఎవరిపట్ల పక్షపాతం ఉండదు. అంటే ఒకరిని ఎక్కువగా, ఇంకొకరిని తక్కువగా చూడటమంటూ ఉండదు.

44. అద్వైతుడు:- ద్వైతం కాని వాడు, రెండుగా లేనివాడు, ఒక్కటై ఉన్న వాడు.

45. నిత్యుడు:- నిత్యమైనవాడు.

46. శాశ్వతుడు:- శాశ్వతమైనవాడు, అంటే ఎల్లప్పుడూ ఉండేవాడు.

47. సత్యమైన వాడు:- మార్పు చెందని వాడు, యుగాలు మారినా మారనివాడు.

48. చైతన్యస్వరూపుడు:- సమస్త జీవరాసికి చైతన్యం కలిగించేవాడు, అంటే

కదలగలిగే, పనిచేసే శక్తిని ఇచ్చినవాడు.

49. ఆనందస్వరూపుడు:- ఎల్లప్పుడూ ఆనందంలో ఉండేవాడు అంటే ఆనందమే ఆయన స్వరూపం.

50. సచ్చిదానంద స్వరూపుడు:-అంటే (సత్-చిత్-ఆనందము)

సత్ అంటే సత్యస్వరూపము.

చిత్ అంటే చైతన్యస్వరూపము.

ఆనందం అంటే ఆనందస్వరూపం.

51. నాశరహితుడు:- నాశనము కానివాడు, అవినాశి.

52. మాయాతీతుడు:- అంటే మాయకు లోబడనివాడు.

53. చిద్రూపుడు:- మహత్తరమైన రూపము కలవాడు.

54. సనాతనుడు:- ఆది, ఆరంభం లేనివాడు, అనాది రూపుడు.

55. అనంత శక్తి స్వరూపుడు:- వర్ణించలేనంత శక్తి కలవాడు.

56. తురీయాతీతుడు:- తురీయం కంటే అతీతంగా ఉన్నవాడు.

1. జాగ్రత్త: శరీరం, ఇంద్రియాలు పనిచేస్తాయి.
2. స్వప్న: మనసు మాత్రమే పనిచేస్తుంది.
3. సుషుప్తి: మనసు పనిచేయదు.
4. తురీయం: మనసే ఉండదు అంటే శూన్యం అయిపోతుంది.
5. తురీయాతీతం:ఏదీ ఉండదు, మహాశూన్యం.

57. పరాత్పరుడు:- పరం కంటే పరంగా ఉన్న వాడు.

58. విశ్వరూపుడు:- విశ్వమంతా ఆయన రూపమే.

59. విశ్వాత్మ:- విశ్వమంతా వ్యాపించివున్న ఆత్మ.

60. మూలాత్మ:- అన్ని ఆత్మలకు మూలమైన ఆత్మ.

61. పరమాత్మ:-అందరి కంటే గొప్పవాడు.

62. పరబ్రహ్మ:- అందరికీ తండ్రి అయిన వాడు.

63. సృష్టికర్త:- సకల చరాచర సృష్టిని సృష్టించిన వాడు.

ఆయననే హిందువులు "పరబ్రహ్మ" అంటారు, మహమ్మదీయులు "అల్లాహ్" అంటారు, క్రిస్టియన్లు "తండ్రి" అంటారు, "జొరాస్ట్రియనులు అహూరామజదా" అంటారు.

ఒక రకంగా చెప్పాలంటే భగవంతుని గురించి ఎవ్వరూ వర్ణించలేరు, చెప్పలేరు, తెలుసుకోలేరు. ఆయన అన్నిటికీ అతీతుడు. అంతటి గొప్ప వాడు పరబ్రహ్మ అంటే "ఆత్మ" అంత గొప్పది.

అంత గొప్పదైనటువంటి ఆత్మకు సంభందించిన జ్ఞానం అంటే 'ఆత్మ జ్ఞానం' అంటే భగవంతునికి సంభందించిన జ్ఞానం ఎందుకు పొందాలి?

పత్రీజీ ఏమంటారంటే? ఆత్మ జ్ఞానం కలగకపోతే శుభ, అశుభ కర్మలు చేస్తూ అంటే పాప కర్మలు, పుణ్య కర్మలు చేస్తూ, మళ్ళీ మళ్ళీ జన్మలు తీసుకుంటూ ఉంటారు. భూమి మీదకి వస్తూ ఉంటారు, దుఃఖ పడుతూ వుంటారు.

కానీ ఆత్మ జ్ఞానం సంపాదిస్తే అన్ని రకాల కర్మలు దగ్ధం చేసుకుంటారు. దానితోపాటు శుభకర్మలు, అశుభ కర్మలు చేయరు ఆత్మ కర్మలు అంటే ముక్తి కర్మలే చేస్తూ ముక్తిని పొందుతారు.

అందుకే తత్వ చింతన అంటే ఆత్మచింతన ఉత్తమమని, శాస్త్ర చింతన మధ్యమమని, గుళ్ళు గోపురములు, తీర్థయాత్రల చింతన అధమమని, సంసార చింతన అధమాధమమని చెప్పబడింది.

మరి అటువంటి పరమాత్మ ఎలా ఉంటాడు?

1. పాలలో వెన్నలాగ, 2. విత్తనంలో వృక్షంలాగ, 3. దుంగలో అగ్నిలాగ, 4. నువ్వులలో నూనెలాగ, 5. ఫలంలో రసంలాగ, 6. పుష్పంలో పరిమళం లాగ వున్నాడు.

1. పాలలో వెన్న కనబడకపోయినా కొంత ప్రయత్నం చేస్తే బయట పడుతుంది.

2. మఱ్ఱి విత్తనంలో పెద్ద వృక్షము కనపడక పోయినా, ఆ విత్తనము నుండి పెద్దమఱ్ఱివృక్షము ఏర్పడుతుంది.

అలాగే ఆ 'పరబ్రహ్మ' కనపడక పోయినా ఆయన నుండి ఈ అనంతమైన సృష్టి ఏర్పడింది.

3. కొయ్యలో అగ్ని కనపడకపోయినా కొంత ప్రయత్నం చేస్తే అగ్ని వెలువడుతుంది.

4.నువ్వులలో నూనె కనబడకపోయినా కొంత ప్రయత్నం చేస్తే నువ్వుల నుంచి నూనె లభిస్తుంది.

5.పండులోని రసం కనబడకపోయినా ప్రయత్నం చేస్తే రసం లభిస్తుంది.

6.పుష్పంలోని పరిమళం కనబడకపోయినా మానవులు ఆ పరిమళాన్ని ఆస్వాదిస్తున్నారు.

అలాగే భగవంతుడు కనబడకపోయినా ఆయన చైతన్య శక్తి వల్ల మానవుడు ఎన్నో పనులు చేయగలుగుతున్నాడు.

చూడండి. జీవితాంతం కళ్ళు చూడగలుగుతున్నా, నోరు మాట్లాడగలుగుతున్నా, చెవి వినగలుగుతున్నా, ముక్కు వాసన చూడగలుగుతున్నా, చర్మం స్పర్శించ గలుగుతున్నా, చేతులు, కాళ్లు పనిచేస్తున్నా కారణం ఆత్మశక్తే.

అంతేకాదు

1.శరీరంలో పనిచేసే సుమారు 200 క్రియలు ఆత్మ శక్తి వల్లే పనిచేస్తున్నాయి ఏ క్రియ పని చేయకపోయినా మానవునకు దానికి సంబంధించిన రోగం వస్తుంది.

2. శరీరంలో జరిగే ప్రాణ సంచారం కూడా ఆత్మ శక్తి వల్లే పనిచేస్తున్నాయి లేకపోతే ప్రాణం పోయింది అంటారు. ఈ ప్రాణం ఐదు రకాలు అందుకే పంచ ప్రాణాలు అంటారు.

పంచ ప్రాణాలు అంటే శరీరంలో జరిగే ఐదు రకాల వాయు సంచారాలు. వాటినే 1.ప్రాణము, 2.అపానము, 3.ఉదానము, 4.వ్యానము, 5.సమానము అంటారు.

1. ప్రాణము;- హృదయము నందు ఉంటుంది. ఈ ప్రాణవాయువు ఊపిరిగా ఉండి ఉచ్వాస, నిశ్వాసలు జరిపిస్తుంది. చివరకు నాసికను బంధించి మృత్యువు కలిగిస్తుంది.

2.అపానము:- గుదమునందు ఉంటుంది. మలమూత్రములు విసర్జింపచేస్తుంది. మరల గుదద్వారం బిగిసేటట్లు చేస్తుంది. సంభోగ సమయంలో శుక్ల, శోణితాల్ని బయటకు త్రోస్తుంది. చివరకు శిస్న, యోని ద్వారాలను బంధించి మృత్యువు కలిగిస్తుంది.

3. ఉదానము:- ఖంఠము నందు ఉంటుంది. తీసుకున్న ఆహారాలు జీర్ణం చేస్తుంది. అంతేకాదు నిద్రపోయినపుడు ఇంద్రియాలు పనిచేయకుండా, మరల లేచినపుడు పనిచేసేటట్లు చేస్తుంది. చివరకు పాదాలు చల్లబడేటట్లు చేసి, కళ్ళు దృష్టి కోల్పోయేటట్లు చేస్తుంది.

4. వ్యానము:- దేహమంతా వ్యాపించి ఉంటుంది. ఆహారంలోని రసాన్ని, పిప్పిని వేరుచేస్తుంది. చర్మముపై తగిలే శీతల, ఉష్ణ గాలులు తెలుసుకుంటుంది.

5. సమానము:- బొడ్డు నందు ఉంటుంది. జీర్ణం చేయబడిన అన్న రసాన్ని అన్ని నాడులకు పంపిస్తుంది.

మరణ సమయంలో వాక్కు, చెవులు బంధింప చేస్తుంది. తెలివితేటలు పోయేటట్లు చేస్తుంది.

అందుచేత ఇవన్నీ తెలుసుకుని వీటికి అనుగుణంగా జీవించగలిగితే ఎవరైనా సరే దుఃఖంలోంచి శాశ్వతంగా బయటపడతారు. అందుకే కబీర్ మహాశయులు “ఆత్మ తత్వం తెలుసుకోకుండా కోటి జ్ఞాన కథలు తెలుసుకున్న ఉపయోగం లేదు అన్నారు”.

::2::

**"గురువుకు కోటి కోటి ప్రణామాలు చేయి, ఎందుచేతనంటే కీటకానికి తుమ్మెద గురించి తెలియదు. అయినా సరే తుమ్మెద కీటకాన్ని తనలా చేస్తుంది. అలాగే గురువు కూడా శిష్యుడుని తనంతటి వాడుగా చేస్తాడు."**

కబీర్ ఏమంటున్నాడు అంటే గురువుకి కోటి కోటి ప్రణామాలు చెయ్యి అన్నాడు. ఎందుచేతనంటే కీటకానికి అంటే పురుగుకి తుమ్మెద గురించి తెలియదు. తుమ్మెదని పెద్దగా పట్టించుకోదు, కానీ ఆ తుమ్మెద ఊరుకోదు, ఆ కీటకాన్ని తీసుకెళ్ళి ఓ గూట్లో పెట్టి ఆ గూడు ముందరే తన "ఝుంకారం" అలా వినిపిస్తూనే ఉంటుంది. అలా విని విని విని మెల్లిమెల్లిగా ఈ కీటకం తుమ్మెద గా మారిపోతుంది. దీన్నే "భ్రమర కీటక న్యాయం" అని అంటారు.

అలాగే శిష్యుడికి తెలియకపోయినా గురువు వదలడు. తనంతటి వాడుగా అయ్యేదాకా నయానో, భయానో తనలా చేయాలని చూస్తాడు. నేనే దానికి ఉదాహరణ. పత్రిగారు నన్ను అలా తయారు చేశారు. కీటకంలా ఉన్న నన్ను భ్రమరంలా తయారుచేశారు. నాకు అంతకుముందు ఏమి తెలియదు, ఆయన తిట్టినా సరే, కొట్టినా సరే! నేనేమీ పారిపోలేదు.

మొదట్లో పత్రిగారు పరిచయమైనప్పుడు నాకు పెద్దగా తెలియదు. ఏదో ఆయన కలిసినప్పుడు, ఆయన వచ్చినప్పుడు, రకరకాల ప్రశ్నలు వేసేవాడిని. మొదట్లో కొంచెం ఓపికగా చెప్పేవారు తర్వాత తర్వాత ప్రశ్నలు వేస్తూ ఉంటే నీ పరిస్థితి ఎలా ఉందో చెప్పనా అన్నారు? చెప్పండి అన్నాను. ఆక్టోపస్ తెలుసా అన్నారు? తెలుసండి అన్నారు. ఎన్నో ట్వంటికిల్స్ ఉంటాయి. వాటి తోటే నడుస్తూ ఉంటుంది. దానికి అన్ని కాళ్ళు ఉండడం వల్ల ఏ కాలు తీసి ఏ కాలు వేస్తుందో తెలియదు. నేను ప్రశ్నలు అడుగుతూ ఉంటే పత్రిగారు నీ పరిస్థితి అలా ఉంది అన్నారు.

తర్వాత కూడా అడగడం మొదలుపెట్టాను, ఆయన చిరాకుగా నీ లెవల్ పెంచుకో అంటే జ్ఞానం పెంచుకో అన్నారు. ఇక అప్పటి నుంచి అడగడం

మానేశాను. నా సాధన పెంచుకుని నాకు నేనే సమాధానాలు  సంపాదించు కోవడం మొదలుపెట్టాను. తెలివైనవాడు జ్ఞానాన్ని, బుద్ధిని పెంచుకొని ప్రశ్న వేసుకుంటే తనకే అర్థమవుతుంది.

ఆయన ఏమన్నారంటే నాది “మార్జాల న్యాయం కాదు, మర్కట న్యాయం” అన్నారు. “మార్జాల న్యాయం” అంటే పిల్లల విషయంలో అదే జాగ్రత్త తీసుకుంటుంది. అక్కడ వాతావరణం అనుకూలంగా లేకపోతే అదే నోటితో కర్చుకొని ఆ పిల్లల్ని తీసుకుని ఇంకోచోట పెడుతుంది. కానీ “మర్కట న్యాయం” అంటే తల్లి పిల్లల్ని పట్టించుకోదు. ఆ పిల్ల ఆ తల్లి కోతిని పట్టుకోవాలి. అలాగే శిష్యుడు పత్రిగారిని పట్టుకొని ఉండాలి, లేకపోతే ఆయన పట్టించుకోడు.

జ్ఞానం కావాలనుకున్నవారు ఆయన్ని వదలకూడదు.  ఆ పనే నేను, మేడం చేశాం, ఆయన్ని వదిలే వాళ్ళం కాదు. ఆయన తిట్టినా, ఏం చేసినా కూడా అన్నీ మా కోసమే, మా మంచి కోసమే చేస్తారు అని అనుకునే వాళ్ళం. అందుకే మేమిద్దరం ఈ స్థాయికి వచ్చాము.

ఆయన చెప్పిన ప్రతిదీ ఆచరించడం మొదలుపెట్టాము. మేము ఎలా ఎదుగుతామో ఆయనకు తెలుసు. ఆయన ఎదిగినవాడు, మేము ఎదుగు తున్న వాళ్ళము. ఆయన దారి తెలిసిన వాడు, మేము దారి తెలుసు కుంటున్నాము. దారి తెలిసిన వాడు దారి చూపించగలడు. దారి వెతికే వారికి దారి ఎలా తెలుస్తుంది? తెలివైన వాడు దారి తెలిసిన వాడిని పట్టుకుంటారు. అలాంటి గురువుని వదలకూడదు, మేము అదే పని చేసాం.

ఆయన మా ఇంటికి వచ్చినా లేక ఆయన దగ్గరికి వెళ్ళినా ప్రక్కనే కూర్చో అనేవారు.  నాకు అర్థం అయ్యేది. ఆయన ఆరాలో కాసేపు కూర్చుంటే చాలు,  మాలో ఎంతో మార్పు వస్తుంది. మేము ఆయన దగ్గర 20 సంవత్సరాలు పైగా ఉన్నాము.

నేను ఎక్కడికి వెళ్ళినా ఆయన చేతి వంట అడిగేవాడిని. కోరికలు, సమస్యలు, అడిగే వారం కాదు. అందుకే నేను కనిపించగానే పిలిచి

భోంచేసావా? అని అడిగేవారు. చేయకపోతే ఆయనే వడ్డించేవారు. నిజంగా ఆయన చేతితో పెట్టింది మామూలుగా తినే కంటే ఎక్కువ తినేవాడిని! కానీ త్వరగా అరిగిపోయేది! అంత తేడా వుండేది.

ఆయనకి మన భావాలన్నీ తెలుస్తాయి. పత్రిగారిని ఏమీ అడగనవసరం లేదు, అన్నీ ఆయనకు తెలుస్తుంది. ఆయన తిట్టినా లేక ఏమైనా చెప్పినా అందరికీ చెప్తున్నట్టు వుంటుంది, కానీ ఓ రకంగా చూస్తే నాకు చెప్పినట్టు వుంటుంది.

గురువుపట్ల విశ్వాసం వున్నప్పుడే ఆ జ్ఞానం మనకు అబ్బుతుంది, గురువుని నమ్మకపోతే జ్ఞానం ఎక్కడ వస్తుంది? గురువు యొక్క ఆరాటం శిష్యుడు తనంతటి వాడిగా ఎదగాలని వుంటుంది. నాకు అది అర్థమయ్యేది, ఆయన అంత ఆరాటపడేవాడు.

కానీ ఎందుకో తెలియదు? నాది ఆయనలా “మర్కట న్యాయం” అవ్వలేదు. “మార్జాల న్యాయమే” అయ్యింది. ఏంటో నేను ఎక్కడికైనా క్లాస్‌కి వెళ్లినా భీమవరం రండి అంటూ ఉంటాను? నా నోటి వెంట ఇంకోటి రాదు. ఏంటి ఈయన ఇంత చాదస్తంగా మమ్మల్ని పట్టుకున్నాడు అంటారు. పిల్లి అడగకపోయినా పట్టుకుంటుంది. ఏంటో నాకు ఇది అలవాటయింది. గురువు యొక్క ఆశయం శిష్యుడిని తనంతటి వాడిలా చేయాలి. పత్రిగారు ఒక సందర్భంగా నా దగ్గర ఏముందయ్యా చెప్పడానికి, నాకు తెలిసిందంతా చెప్పాను అన్నారు.

చాలామంది గురువులు దాచుకుంటారు. పత్రిగారు అలా కాదు, ఆయన దగ్గర ఏముంటే అంతా ఇచ్చేశారు. ఆయన చెప్పింది అర్థం చేసుకోవడానికి, చదవడానికి ఈ జన్మ సరిపోదు. అమ్మ కానీ, నేను కానీ ఆయన దగ్గర ట్రైనింగ్ అయిన వాళ్ళమే కదా? మేము కూడా ఏమీ దాచుకోము, మా దగ్గర ఉన్నదంతా ఇస్తూ ఉంటాం, ఎప్పుడు ఏది అందితే అది ఇస్తూ ఉంటాం, ఎందుకు అంటే మీరూ మాలా ఎదగాలి. చాలామంది లైవ్

ఇస్తున్నారుగా అనుకుంటారు.  కానీ కొన్నిసార్లు అతి ముఖ్యమైన విషయాలు చెప్పడం జరుగుతుంది. కానీ అన్నీ లైవ్ ఇవ్వరు. వున్నవాళ్ళు వింటారు.

అందుచేత కబీరు స్పష్టంగా చెప్పారు,  కీటకానికి తుమ్మెద గురించి తెలియదు, అయినా సరే దాన్ని తనలా చేసేదాకా ఆ తుమ్మెద వదలదు. గురువు గురించి శిష్యుడికి తెలియదు అయినా వదలడు.  ఎవరెవరికి ఎప్పుడు ఏ సలహా ఇవ్వాలో ఆ సలహా ఇస్తాడు,  ఎవరెవరు ఏం చేయాలో అవి చెప్తూ ఉంటాడు. అందుకే కబీర్ గురువుకి కోటి కోటి ప్రణామాలు చెయ్యి అన్నారు.

ఎంత అద్భుతమైన సందేశం.  ఇంకా గురువు గురించి ఏం చెప్పాడంటే? **"శిష్యుని మనస్సులో ఉన్న ప్రీతినీ, ఆర్తినీ అంటే తపనని గమనించి గురువు ఉపదేశం చేస్తాడు అంటే సలహాలు ఇస్తాడు, అందుచేత గురువు సమక్షంలో ఎప్పుడూ విముఖంగా ఉండకు"** అన్నారు.

పత్రిగారు ఇలాంటి సభలలో ఎవరైనా క్రమశిక్షణ తప్పినా, లేకపోతే గొడవ చేస్తున్నా, అక్కడున్న వాతావరణాన్ని పాడు చేస్తున్నా, లేకపోతే చిన్న పిల్లల్ని తీసుకొచ్చి డిస్టర్బ్ చేస్తున్నా, శబ్దాలు చేస్తున్నా తిడతారు. నిజంగా తిట్లు పడిన వాళ్ళు బాగానే ఉంటారు. కానీ బయట ఇంకొకడు ఉంటాడు. ఈయన ఇలా తిడతాడు, తిట్టే వీడు గురువా? ఈయన దగ్గర నేనేం నేర్చుకుంటానని అని వెళ్ళిపోతారు. మరి నష్టపోయేది ఎవరు చెప్పండి? వాడికి ఏమైనా సంబంధం వుందా? వెళ్ళిపోతే నష్టపోయేది ఎవరు?

గురువు యొక్క ఉద్దేశ్యం గమనించలేని వాడు ఎలా జ్ఞానవంతుడు అవుతాడు? ఎలా ఎదుగుతాడు? గురువు తపన ఎంతసేపూ శిష్యుని తనలా చేయడమే ఆయన ఆశయం. క్రమశిక్షణ పాటించకపోతే శిష్యుడు జ్ఞానాన్ని పొందలేడు. అందుకే కొన్ని సందర్భాలలో గురువు కఠినంగా వ్యవహరిస్తాడు.

::3::

**"గురువు కృప వలన ఏ జీవుడైతే... అంటే మానవుడు, ముందే మరణిస్తున్నాడో అతనికి మరణం అనేది తీయటి అనుభూతి అంటే మరణం అన్నది దుఃఖం కాదు".**

పత్రిగారు **"ఆత్మజ్ఞాని మరణించకముందే మరణిస్తాడు"** అన్నారు.

అంటే మరణించిన తర్వాత ఏం జరుగుతుందో మరణించక ముందే తెలుసుకోగలిగినప్పుడు మరణం అన్నది మీకు తీయని అనుభూతి అవుతుంది. అటువంటి వారు మరణానికి భయపడరు, మరణానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. అలాంటి స్థితి గురుకృప వల్ల కలుగుతుంది.

ఎందుచేతనంటే చాలామంది మరణించడం "నష్టం" అనుకుంటారు కానీ "సద్గురువుని" ఆశ్రయించిన వాడికి మరణం ఎంతో లాభం కలిగిస్తుంది. ఎంతో లాభాన్ని కలిగించే మరణం కలిగినప్పుడు వాడు ఎందుకు దుఃఖిస్తాడు? మరణించినా పర్వాలేదు అంటాడు, మరణానికి సిద్ధంగా ఉంటాడు. ఇరవై సంవత్సరాల క్రితం పత్రిగారి పరిచయం కాకముందు బోలెడు ఆస్తులు సంపాదించాను, కోట్లు సంపాదించాను. కానీ నేను మరణిస్తే ఇవన్నీ పోతాయి. అంటే జీవితమంతా కష్టపడి సంపాదించినవన్నీ పోతాయని తెలుసుకున్నాను.

చాలా మంది ఎంతో డబ్బు, ఆస్తులు సంపాదించుకుంటారు. ఎంతో కష్టపడి కాపాడుకుంటారు. నావి నావి అని అందరికీ గొప్పలు చెప్పుకుంటారు. నావి అని చెప్పినవన్నీ నావి కాకుండా పోతున్నాయి అంటే ఎంత బాధ. కానీ పత్రిగారు పరిచయమైన తర్వాత ఈ దేహం నేను కాదు అన్న సంగతి తెలుస్తుంది. ఈ దేహం కోసం సంపాదించుకున్నవేవీ నావి కాదు అన్నది కూడా తెలుస్తుంది. దేహమే నేను కాకపోతే దేహం కోసం సంపాదించినవి నావి ఎలా అవుతాయి? ఇవన్నీ నావి కానప్పుడు ఇవి ఉంటే ఏమిటి? పోతే ఏమిటి?

పత్రిగారు పరిచయం అయ్యాక ఆత్మకు అంటే నాకు లాభించేది ఏది అని ఆలోచిస్తారు, అప్పుడు జ్ఞానమని తెలుస్తుంది. ఇది తెలుసుకున్న

తర్వాత ఈ దేహానికి లాభించే ధన సంపాదన ఆపేసి, ఆత్మకు లాభించే జ్ఞానాన్ని సంపాదించుకోవడం మొదలుపెడతారు. పత్రిగారి కృప వల్ల ఎంతో జ్ఞానం సంపాదించుకుంటారు.

జ్ఞానం సంపాదించుకున్న వారు శరీరం వదిలేస్తే ఆత్మ ఉన్నత లోకాలకు చేరుకుంటుంది. అంటే చావు వారికి నష్టమా? లాభమా? అంటే లాభమే కదా? ఇంకా ఏడవడం దేనికి? అదే చెప్తున్నాడు కబీరు ఎవరైతే ముందే మరణిస్తారో మరణం వాడికి తీయటి అనుభూతి. అంటే ఆనందాన్ని కలిగిస్తుంది. ఇంక ఏడ్చేది ఏముంది? అదే నేను కూడా మీకు చెప్పేది. మీరు శరీరం వదిలే లోపల, అంటే మరణించే లోపల "జ్ఞానాన్ని" సంపాదించుకోండి. అప్పుడు చావుకు ఏడవరు.


మీరు నేను మేడలు కట్టానండి, ఆస్తులు కొన్నానండి, బ్యాంకులో డిపాజిట్ వేశానండి, ఒంటి నిండా బంగారం పెట్టుకున్నానండి అంటారు. ఎన్ని పెట్టుకో? ఎన్ని సంపాదించుకో? ఆత్మ కూడా అంటే నీ కూడా ఏమీరాదు. అదే జ్ఞానం సంపాదించుకుంటే ఆ జ్ఞానం నీవు పైకి వెళ్ళాక నిన్ను ఎంతో ఉన్నత లోకాలకు తీసుకెళ్తుంది.

మీ అందరినీ జ్ఞానం సంపాదించుకోండి, ధ్యానం రోగాల కోసం కాదు, శరీర లాభాల కోసం కాదు, కోరికల కోసం కాదు, అనుభవాల కోసం కాదు, అవి ఉండేవి కాదు నశించిపోయేవి, ఉండే ఆత్మ కోసం జ్ఞానాన్ని సంపాదించండి అంటున్నా. మా ఇద్దరి నోటి వెంట జ్ఞానం తప్ప ఇంకో మాట రాదు. ఏదైతే మీకు లాభమో అదే సంపాదించమంటున్నాను. ఇంకొకటి ఏమిటంటే? అందరూ ఈ జ్ఞానం బోధించలేరు. అందరి గురువుల వల్ల సాధ్యం కాదు, జ్ఞానబోధ చేసేవారు చాలా కొద్ది మందే ఉన్నారు.

పత్రిగారు పరిచయమైనప్పటి నుంచి నేను చేసే ప్రతి పని ఆత్మకు లాభమే. మేము ఇచ్చే సందేశాలు, మేము తలపట్టే కార్యక్రమాలు ఆత్మకు లాభం కలిగించేవే. మేము చేసే సేవ, మేము ఖర్చు పెట్టే డబ్బు అన్నీ

ఆత్మకు లాభం కలిగించేవే. శరీరానికి లాభం కలిగించే పని చెయ్యము. మా పెద్దల నుంచి వచ్చిన ఇల్లు అలాగే ఉంచాము. పిల్లలు ప్యాలెస్ లు కట్టుకున్నారు. కానీ నేను ప్యాలెస్ కట్టుకుంటే నాకేం వస్తుందండి? మిమ్మల్ని అందరిని జ్ఞానవంతులని చేస్తే నాకు ఎంత లాభం వస్తుంది. ఇది ఉండే లాభం, ప్యాలెస్ ఉండని లాభం.

అందుచేత గురుకృప వలన ఎవరైతే ముందే మరణిస్తారో అంటే మరణించిన తర్వాత ఏం జరుగుతుందో తెలుసుకొని దానికి అనుగుణంగా జీవిస్తారో, ఆ రకమైన సేవలు చేస్తూ జ్ఞానాన్ని సంపాదిస్తారో వారికి మృత్యువు ఒక తియ్యటి అనుభూతి అని కబీర్ చెప్పారు. ఖచ్చితంగా చెప్పగలను ధ్యానంలోకి వచ్చిన వాళ్ళు, ఇక్కడికి వచ్చిన వాళ్ళు, మన జూమ్ లోకి వచ్చేవాళ్ళు శరీరం వదిలిన తర్వాత ఖచ్చితంగా చాలా గొప్ప లోకాలకు వెళ్తారు. నేను మిమ్మల్ని వదలడం లేదుగా! మేము మీకు అర్థమయినా, కాకపోయినా మీకు అలా బోధిస్తూ వుంటాము.



## ధ్యానం చేసే పద్ధతి
## శ్వాస మీద ధ్యాస



ఎవరికి తగిన సుఖాసనంలో వారు హాయిగా కూర్చుని... చేతులు రెండూ కలిపి... కళ్ళు రెండూ మూసుకుని... ప్రకృతి సహజంగా జరుగుతోన్న ఉచ్ఛ్వాస, నిశ్వాసలను గమనిస్తూ వుండాలి!

మధ్యమధ్యలో అనేకానేక ఆలోచనలు వస్తున్నా వాటిని ఎప్పటికప్పుడు 'కట్' చేస్తూ... మళ్ళీ, మళ్ళీ శ్వాస మీదకే... ధ్యాస మరల్చుతూ వుంటే.. క్రమక్రమంగా... ఆలోచనా రహిత స్థితి కలుగుతుంది.... చిత్తవృత్తులు నిరోధించబడతాయి... మనస్సు నిర్విషయం, శూన్యం అయిపోతుంది. మనస్సు శాంతిస్తుంది. ఇదే ధ్యాన స్థితి.

ఈ ఆలోచనా రహిత స్థితిలో కలిగే అనేకానేక శారీరక, నాడీ మండల, ఆత్మానుభవాలను గమనిస్తూ వుండాలి. ఆ స్థితిలో విశ్వమయ ప్రాణశక్తి. అపారంగా శరీరంలోకి ప్రవేశించి నాడీమండలాన్ని శుద్ధి చేస్తుంది. ఆ శక్తి వల్ల రోగాలన్నీ తగ్గుతాయి. నాడీమండలశుద్ధి వల్ల కర్మలు పోతాయి.

ప్రతిరోజూ ఎవరి వయస్సు ఎంతుంటుందో... కనీసం అన్ని నిమిషాలు... తప్పనిసరిగా... రోజుకి రెండు సార్లుగా... ధ్యానం చెయ్యాలి.

::4::

**"గురువు కుమ్మరివాడు, శిష్యుడు కుండలాంటివాడు, లోపలి నుంచి చేతితో ఆసరా ఇస్తూ బయట నుంచి దెబ్బలు కొడుతూ శిష్యుణ్ణి సరి చేస్తూ ఉంటాడు గురువు."**

మట్టి కుండని రెండు చేతులతో సరిచేయాలి, లేకపోతే అది మంచి ఆకారం రాదు, సరిగ్గా రాదు, వంకర టింకర్ గా వస్తుంది, చూడ్డానికి అసహ్యంగా ఉంటుంది, ఆ కుండ ఎందుకు పనికి రాదు. అందుచేత కబీర్ శిష్యుణ్ణి అటువంటి కుండతో పోల్చాడు. కుమ్మరివాడు తేడా ఉన్నచోట ఒక్కో దెబ్బ వేస్తాడు. ఓ చోట దలసరిగా, ఓ చోట పల్చగా ఉంటే, ఏం చేస్తాడు? లోపల నుంచి, బయట నుంచి చేతులతో ఒత్తుతాడు. ఆ కుండను చేసినట్టు శిష్యుడ్ని గురువు సరిచేయకపోతే శిష్యుడు ఎందుకు పనికి రాకుండా పోతాడు.

నిజంగా చెప్పాలంటే పత్రిగారు నన్ను ఎంతో సరిచేశారు, ఎప్పటి కప్పుడు సరిచేసేవారు. నాలో లోపం కనిపించినప్పుడు, నాలో తప్పు ఉన్నప్పుడు ఖచ్చితంగా ఊరుకోడు, నిర్మొహమాటంగా సరిచేసేవాడు. నేను అర్థం చేసుకున్నాను కాబట్టి ఎదగగలిగాను, అర్థం కాని వాడు బయటకు పోతాడు.

కబీర్ "గురువు గురించి" అద్భుతమైన సందేశం చెప్పారు. "జ్ఞానం లేని గురువు ఏమీ చేయకుండా, మిమ్మల్ని పొగుడుతూ నువ్వు ఇంతటి వాడవు, అంతటి వాడవు అంటూ, నీ దగ్గర ఉన్నవన్ని దోచుకుంటూ క్యాష్ చేసుకుంటాడు. పత్రిగారిని నేను గమనించాను ఎంతోమంది ఆయనకు దూరమయ్యారు, పెద్ద పెద్ద వాళ్ళే దూరమయ్యారు. అయినా ఆయన లెక్క చేయలేదు. ఆయన పని ఆయన చేసుకుంటూ పోతూ ఉంటాడు అంతే!

2002 నవంబర్‌లో పత్రిగారు భీమవరం వచ్చారు. ఆయన్ని చూడడానికి ఎదిరింట్లో ఒకతను వచ్చాడు. పత్రిగారి దగ్గర కూర్చొని ఏదేదో చెప్తున్నాడు. అసలు పత్రిగారు ఎక్కడ? ఆయనెక్కడ? పత్రిగారు ఏ స్థాయిలో ఉన్నాడో వాడికి ఏం తెలుసు? ఏవేవో మాట్లాడుతున్నాడు. పత్రిగారు గట్టిగా

తిట్టారు. వాడి మొహం మాడిపోయింది, లేచి వెళ్ళిపోయాడు. పత్రిగారు తర్వాత నాతో మనం రోడ్డు మీద పోయే అందరిని తిడుతూ కూర్చుంటామా? "జ్ఞానం కోసం" మన దగ్గరికి వచ్చిన వాళ్ళని సరిచేస్తాము అంతే అని అన్నారు. మనకు ఎవరితో శత్రుత్వం ఉండదు? అన్నారు.

అప్పుడు అర్థమయింది. ఎవరు ఆయన దగ్గరికి వచ్చినా, ఆయన దగ్గరున్న జ్ఞానం పొందాలన్న కాంక్షతో వచ్చారనుకుంటారు. వచ్చినప్పుడు గురువు చేయవలసింది వారిలో ఉన్న లోపాలు సరి చేయాలి. కొంతమందికి మెల్లిగా చెబుతారు, కొంతమందికి గట్టిగా, కొంతమందికి తిట్టి, మరికొంత మందికి కొట్టి చెప్తారు. ఇంకొన్ని చోట్ల చూశాను, నాకు చెప్పడానికి ప్రక్క వాడిని కొట్టి మరీ చెప్పేవారు. ఆయన ప్రవర్తన చాలా విచిత్రంగా ఉంటుంది!

కానీ ఏం చేసినా వదలకుండా అంతా నా మంచి కోసమే అనుకొని ఆయన్ని పట్టుకొని వదలనివాడు గొప్పగా తయారు అవుతాడు.

తరువాత కొన్ని సంవత్సరాలకు ఆ సీనియర్ మాస్టర్లు కొంతమంది పత్రి గారిని అడిగారట? ఏమండీ 2012 తర్వాత మన సొసైటీ ఏమవుతుంది? అని అంటే "ఇప్పుడున్న వారిలో చాలామంది నాకు దూరం అవుతారన్నారట. దూరం అవుతారంటే నాకు డౌట్ వచ్చింది, ఏంటి ఇలా అన్నారు? ఏది ఏమైనా సరే, నేను ఆయనకి దూరమవ్వకూడదు, అని నిర్ణయించుకున్నాను. ఎప్పుడు తిట్టినా మళ్ళీ నేనేం రియాక్ట్ అవుతానో? ఎప్పుడు ఆయన మీద కోపం వస్తుందో? మళ్ళీ నేను ఎక్కడ దూరం అవునోనని చాలా అలర్ట్ గా ఉండేవాడిని. ఎందుకంటే "అంత గొప్ప జ్ఞాని" దొరికినప్పుడు ఆయన్ని దూరం చేసుకుంటే జ్ఞానం బోధించేవారు ఇంకెవరు ఉన్నారు? చాలా జాగ్రత్తగా ఉండేవాడిని. ఒకవేళ ఆయన ఏమైనా అన్నా కూడా పట్టించుకునే వాడిని కాదు, కారణం ఆయనకు దూరమైపోతానేమో?నని.

"అదృష్టం" నిజంగా 2013లో ఎంతోమంది దూరమైపోయారు. టీవీ9 ఎఫెక్ట్ వచ్చింది కదా? ఆయన్ని అపార్థం చేసుకుని దూరమైపోయిన

వాళ్ళు ఎంతోమంది ఉన్నారు. మేమిద్దరం అవేమీ పట్టించుకోలేదు. ఎవడు ఏం చెప్పుకుంటే మాకెందుకు? ఆయన బోధించేది కరెక్టా? కాదా? ఆయన చెప్పేది సత్యమా? కాదా? దానిమీద మేము దృష్టిపెట్టాం తప్ప మిగతావేవి మేము పట్టించుకోలేదు. అందుకే ఆయనకి దూరం అవ్వలేదు, ఈ స్థాయికి రాగలిగాము.

ఆయనతో ఆషామాషీ కాదు, మాట తేడా వచ్చినా ఊరుకోరు. మేము అన్ని పరీక్షలకి నిలబడ్డాము. సద్గురువు శిష్యుడిలో ఉన్న లోపాలు సరి చేస్తూనే ఉంటాడు, ఆయన శిష్యుడి సందేహాలు నివృత్తి చేస్తూనే ఉంటాడు. ఏదో ఒక రూపంలో శిష్యుడు యొక్క అహంకారాన్ని తొలగించే ప్రయత్నం చేస్తూనే ఉంటాడు. ఎందుచేతంటే ఆధ్యాత్మిక ఎదుగుదలకి "అహంకారమే" అవరోధం.

ఆయన ఒకరిని పట్టించుకున్నట్టు ఉండదు, ఒకరితో సరిగ్గా మాట్లాడడు, ఒకర్ని ఏదో వంక పెట్టి కొడతాడు, ఇంకొకరిని తిడతాడు. మొదట్లో ఆయన భీమవరం వచ్చేవారు. ఆయన మా ఇంట్లో మూడు, నాలుగు రోజులు ఉండేవారు. అలా కాకుండా మధ్య మధ్యలో ఎక్కడైనా కలిసినప్పుడు, ఆయన వచ్చినప్పుడు నేను ఆయనతో వుండేవాడిని.

నేను ఎన్నో క్లాసులు చెప్పేవాడిని. అప్పుడు గురువు గారు నన్ను పొగిడేస్తారు అనుకునే వాడిని. కానీ ఏదో ఒక వంక పెట్టి అప్పుడే తిట్టేవారు. ఆశ్చర్యం వేసేది! పొగుడుతాడు అంటే తిడుతున్నాడు ఏమిటి? అని అనుకున్నాను. అప్పుడు అర్థమయింది నాలో అహంకారం పెరిగింది అన్నమాట! అహం పెరగకుండా ఉండడానికే అలా తిట్టాడని అనుకున్నాను.

అంతెందుకు ఇప్పుడు మీలో చాలామంది క్లాసులు చెప్తున్నారు. అబ్బో! రాఘవరావు గారి కంటే నేను బాగా చెపుతున్నాను అనుకుంటారు. మీరు చెప్పింది రెండు క్లాసులు, దానికే అహంకారం వస్తే ఎలా? ఒక్కోసారి ఆయన చెప్తే డొనేషన్లు ఇచ్చే వాడిని, అప్పుడు పొంగిపోయే వాడిని. కానీ

మళ్ళీ ఏదో వంకతో తిట్టేవారు. ఆయన ఎక్కడా "అహంకారాన్ని" పెరగనివ్వరు.

గురువుకి శిష్యుడు మీద కోపం ఎందుకు ఉంటుందండి? వాడు ఎదగాలనే కాంక్ష ఉంటుంది తప్ప ఇంకేమీ ఉండదు. కొంతమంది మెల్లగా చెప్తే వింటారు, కొంతమంది గట్టిగా చెప్తే వింటారు. కొంతమంది వేస్తే తప్ప ఎక్కి చావదు, ఏం చేస్తాడు? ఎవరికి ఏది అవసరమో ఆ టైం కి అది చేస్తారు. మీలో కూడా చాలామంది నేను కోప్పడతానని దూరంగా ఉంటారు. అసలు వీడియో కూడా ఆన్ చేయరు. వీడియో ఆన్ చేయని వాళ్ళందరికీ ఇంకా భయం పోలేదు.

కుండ లోపల నుంచి వత్తడమే కాదు. పైనుంచి దెబ్బ పడితేనే తయారవుతుంది. ఆలోచించండి అదే కబీర్ చెప్పేది. లోపల నుంచి పై నుంచి దెబ్బ పడకపోతే కుండ అందంగా తయారవ్వదు. కావాలంటే ఆ కుండలు చేసే వాడి దగ్గరికి వెళ్తే మీకు అర్థమవుతుంది. కబీర్ ఎంత కరెక్టుగా చెప్పారో చూడండి.


## YouTube ఛానెల్‌లో ప్రసారమయ్యే తటవర్తి దంపతుల కార్యక్రమాలు

a) Channel Name : Tatavarthy Veera Raghava Rao. ఇందులో 2500 పైగా వీడియోలలో తటవర్తి దంపతుల సందేశాలు ఇవ్వడం జరిగింది.

b) అలాగే PMC వారు కూడా బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు గారి యొక్క YouTube Channel ప్రారంభించారు. Channel Name : Brahmarshi Tatavarthy Veera Raghavarao

c) తటవర్తి దంపతుల దగ్గర ట్రైనింగ్ అయిన మాస్టర్ల సందేశాల కొరకు Tatavarty Spiritual Trainees ఛానెల్‌లో చూడండి.

d) Direct గా YouTube app లోకి వెళ్ళి search bar లో Tatavarthy Veera Raghava Rao అని టైపు చేస్తే తటవర్తి దంపతుల అన్ని వీడియోలు చూడవచ్చు.

::5::

కబీర్ ఇంకా ఏం చెప్పాడంటే?

**"శిష్యుడు కత్తి, గురువు పదును పెట్టేవాడు. గురువు శబ్దాలు అనే సానరాయిపై శిష్యుణ్ణి పెట్టి పదును పెడతాడట, శబ్దాలు అంటే తిట్లు తిడుతూ శిష్యుణ్ణి పదును పెడతాడట, ఎవరైతే గురు శబ్దాల యొక్క రాపిడి సహిస్తూ అతని దగ్గరే ఉంటారో అతడే నిజమైన శిష్యుడు" అన్నారు.**

పత్రిగారి దగ్గర చూశాను. ఆయన తిట్లకి పారిపోయిన వాళ్ళు ఉన్నారు, ఎన్ని తిట్టినా ఆయన్ని వదిలిపెట్టకుండా ఉన్న వాళ్ళు ఉన్నారు. ఇప్పుడు నా దగ్గర పారిపోయే వాళ్ళు ఉన్నారు అలాగే పట్టుకొని కూర్చునే వాళ్ళు ఉన్నారు. కబీరుది ఎంత అద్భుతమైన సందేశం. కానీ సద్గురువు వాడు ఇచ్చాడా? ఇవ్వలేదా? ఆయనకు అనవసరం. వాడిని సరి చేయడమే ఆయన ముఖ్య ఉద్దేశం.

ఎందుకు గురువు అంత కఠినంగా ఉంటాడు? దానికి కూడా కారణం ఉంది. ఎందుకుంటాడు అంటే వాడు జ్ఞానవంతుడైతే గురువులాగే వీడు కూడా ఎన్నో వేల మందిని జ్ఞానవంతులను చేస్తాడు, తరింప చేస్తాడు. గురువు చేసే పొగడ్తల కోసం చూసేవాడు జ్ఞానం పొందలేడు. వాడు ఎవరిని తరింప చేయలేడు, అలాగే ఉండిపోతాడు. సద్గురువును అర్థం చేసుకోవడం చాలా కష్టం. పత్రి గారు ఎన్నోసార్లు చెప్పారు, నన్ను అర్థం చేసుకోవడం మీ తరం కాదన్నారు. ఆ గురువుని అర్థం చేసుకున్నవాడు గురువుని వదలడు, వాడు అనతి కాలంలోనే గొప్ప స్థాయికి ఎదుగుతాడు.

మనం భగవద్గీతలో చెప్పుకున్నాం. ఎవరైతే ఈ ధ్యానమార్గంలో, ఈ యోగ మార్గంలో కృషి చేస్తూ ఉంటారో వారు మధ్యలో గనుక శరీరం వదిలితే ఇటు సంపాదన లేక, పోనీ ఇందులోకి వచ్చి అనుకున్నది పూర్తిగా సాధించలేక "యోగభ్రష్టున్ని" అయిపోతానేమో అన్న సందేహం ఉంటుంది.

అర్జునుడు కృష్ణుడిని అదే అడిగాడు? అప్పుడు శ్రీ కృష్ణుడు ఎవరైతే అలా మధ్యలో శరీరాన్ని వదులుతారో వాడు మరుజన్మలో శ్రీమంతుల గృహంలో కానీ, గొప్ప యోగుల గృహంలో కానీ జన్మించి తదనంతర సాధన పూర్తి చేసుకుని మోక్షాన్ని పొందుతాడు అన్నారు.

మా ఇద్దరి విషయంలో అది కరెక్టే. మేము ఎందుకిలా శ్రీమంతుల గృహంలో పుట్టాము? చేయవలసిన పనులు ఉన్నాయి కాబట్టే 1986 లో ఆ ధ్యాన మందిరం కట్టాము, పత్రిగారి పరిచయం 2002లో అయ్యింది. ఎన్ని సంవత్సరాలు ఖాళీగా ఉందో చూడండి! అసలు ధ్యానం అంటే ఏమిటో తెలీదు? ఎలా చేయాలో తెలియదు? కానీ కట్టాలి అనిపించింది. కట్టానంటే లోపల ఆ ప్రేరణ ఉంది. ఇక్కడ చేయవలసిన పని ఉంది కాబట్టి అది నిర్మించాము.

మిమ్మల్ని అందరిని జ్ఞానవంతుల్ని చేయడం కంటే మాకు ఇంకేం కావాలి? ఎవడు సద్గురువు అంటే శిష్యుడుని తనంతటి వాడిని చేయాలని ప్రయత్నించేవాడే. వాడిని ప్రకృతే అన్ని రకాలుగా చూసుకుంటుంది.


**తటవర్తి దంపతుల YouTube ఛానెల్ Subscribe చేసుకోవాలంటే**

a) Whatsapp group లో మీకు పంపబడుతున్న Youtube లింక్ మీద నొక్కినప్పుడు Tatavarthy Veera Raghava Rao ఛానెల్ open అవుతుంది. Open అవ్వగానే subscribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

లేకపోతే www.tst.org.in/videos/ ఓపెన్ అయిన తరువాత I లో Tatavarthy Veera Raghava Rao పేరు మీద నొక్కండి. II & III లో వున్న పేరు మీద నొక్కండి. ఛానెల్స్ Open అవుతాయి. Open అవ్వగానే subcribe కనిపిస్తుంది. దాని మీద నొక్కితే subscribe అవుతారు. ప్రక్కనే వున్న bell button నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

::6::

కబీరు చెప్పిన ఇంకొక విషయం:

**“ఎప్పుడైతే నీ హృదయంలో జ్ఞాన ప్రకాశం ఉదయిస్తుందో, భ్రమల భాండాగారం నశిస్తుందో... ఎప్పుడైతే అపూర్వమైన స్వరూప జ్ఞానం ప్రాప్తిస్తుందో... అప్పుడే సద్గురువు లభించిన విషయాన్ని గ్రహిస్తావు.”**

ఎప్పుడైతే నీ హృదయంలో జ్ఞానప్రకాశం ఉదయిస్తుందో అంటే జ్ఞానం కలుగుతుందో, భ్రమల భాండాగారం నశిస్తుందో మానవులు ఎన్నో భ్రమల్లో ఉన్నారు. అవన్నీ ఉండేవనుకుంటూ భ్రమ పడతారు. వీళ్ళంతా నా వాళ్ళు, డబ్బంతా నా కూడా పట్టుకెళ్తాను లాంటి రకరకాల భ్రమల్లో ఉంటారు. వీడు నా కొడుకు, ఆమె నా కూతురు, వీడు నా భర్త, ఆవిడ నా భార్య అనేటటువంటి భ్రమల్లో వున్నారు. కబీర్ ఏమన్నారంటే? ఎప్పుడైతే ఈ భ్రమల భాండాగారం నశిస్తుందో, ఎప్పుడైతే నీకు అపూర్వమైన స్వరూప జ్ఞానం ప్రాప్తిస్తుందో! అప్పుడే నీవు “సద్గురువు” లభించిన విషయాన్ని గ్రహిస్తావు అన్నారు.

ఒక జ్ఞానికే ఇంకో జ్ఞాని అర్థమవుతాడు, ఒక యోగికే ఇంకొక యోగి చెప్పింది అర్థం అవుతుంది అంటారు పత్రిగారు, దీని అర్థం అదే.

“శ్రీకృష్ణుడు యోగీశ్వరుడు”. ఆయన చెప్పిన గీత అర్థం కావాలంటే అందులో ఉన్న తాత్పర్యం చదివితే అర్థం కాదు. అది మీకు అర్థం కావాలంటే ఇంకొక యోగికే అర్థమవుతుంది. “శ్వాస మీద ధ్యాస” ధ్యానం చేసేవాడే “యోగి.” ధ్యానం చేయకముందు నాకు భగవద్గీత అర్థం కాలేదు. ధ్యానం చేసిన తర్వాత భగవద్గీత మీద రెండు పుస్తకాలు (భగవద్గీతాసారం-శ్రీ కృష్ణ సందేశం, గీతా సందేశం) వ్రాశాను. “ఎప్పుడైతే మీ హృదయంలో జ్ఞాన ప్రకాశం ఉదయిస్తుందో” అంటే మీలో జ్ఞానం కలిగినప్పుడు సద్గురువు లభించిన విషయాన్ని గ్రహిస్తారు.

అలాగే మీరందరూ మా ఇద్దరినీ అనుసరిస్తున్నారు. ఇలా భీమవరం

కూడా కంటిన్యూగా వస్తున్నారు. మూడేళ్ల నుంచి, నాలుగేళ్ల నుంచి జూమ్‌కి వస్తున్నారు, ఎక్కడ ఉంటే అక్కడికి వస్తున్నారు. ఖచ్చితంగా మీకు తెలియకుండానే మీలో జ్ఞానం ఉదయిస్తుంది. పడిన కష్టానికి ఫలితం వచ్చి తీరుతుంది. కష్టపడితేనే కదా ఫలితం, ఏమి కష్టపడకుండా ఫలితం ఎక్కడ వస్తుంది? అందుకే అంటాను భీమవరం వదలవద్దు అని.

మిమ్మల్ని మీరు తక్కువ అంచనా వేయొద్దు. మీరు సామాన్యులు కాదు, మీరు ఆత్మలే, ఇక్కడ స్త్రీలా, పురుషులా, ధనమున్నవారా, లేనివారా, ఈ కులం, ఆ కులం ఏమీ అవసరం లేదు. అవన్నీ ఇక్కడ మనం సృష్టించుకున్నవి, అందరూ ఆత్మలే. కాస్త కృషి చేస్తే అద్భుతమైన జ్ఞాన సంపన్నులు అవుతారు. జ్ఞానం పొందినవాడు తన చుట్టుప్రక్కల ఉన్న వారిని జ్ఞానులను చేసేదాకా నిద్రపోడు. మా ఇద్దరి పరిస్థితి అదే అయింది. పిల్లలు లేరు, కుటుంబము లేదు, బంధువులు లేరు, సంపాదన లేదు, పాలిటిక్స్ లేదు, ఏదీ లేదు. ఇదివరకు అన్నీ ఉండేవి. ఇప్పుడు వున్నది జ్ఞానం ఒక్కటే!


## తటవర్తి దంపతుల Zoom కార్యక్రమాలు చూడాలంటే?

a) ప్రతిరోజూ ఉదయం Zoom లో 4 to 6.30 a.m. Silence Meditation మరియు 6.30 to 7.30 a.m. వరకు **ఆత్మజ్ఞాన సందేశాలు**

Zoom I.D. :2413823868, Password : RAO

b) పై కార్యక్రమము 6.30 to 7.30 a.m. వరకు Youtubeలో కూడా Live ఇవ్వబడుతుంది.

c) ఎవరైతే TVR & TRL Whatsapp గ్రూపులో వుంటారో వారికి Zoom Link & You Tube Links మరియు తటవర్తి దంపతుల క్లాసుల వివరాలు పంపడం జరుగుతుంది. వారు **సింధూర: 8555995217** నెంబరు తప్పనిసరిగా save చేసుకోవాలి.

d) తటవర్తి వారి వాట్సాప్ గ్రూపులో జాయిన్ కావాలనుకునేవారు వీరిని సంప్రదించండి. సింధూర: 85559 95217, మధు: 78939 17364 లేకపోతే www.tst.org.in Open చేసిన తర్వాత Join in Whatsapp group లింక్ మీద నొక్కండి.

::7::

**"మనస్సు చెప్పినట్లు నడవకు! మనస్సులో అనేక ఆలోచనలు ఉంటాయి! ఎవరైతే మనస్సును తన ఆధీనంలో ఉంచుకుంటారో వాడే నిజమైన సాధువు అంటే యోగి."**

ఈ విషయం మీకు అర్థం అవుతూ ఉంటే మీకు కొంచెం జ్ఞాన పరిధి పెరిగినట్టు. అర్థం కాలేదు అంటే మీరు చాలా ప్రారంభంలో ఉన్నారని లెక్క. కబీర్ ఏం చెప్పారంటే? "మనస్సు మాట వినొద్దు, మనస్సును నీ ఆధీనంలో ఉంచుకో". సహజంగా ఇప్పుడు మిమ్మల్ని మీరు గమనించుకుంటే మీరు మనస్సు ఆధీనంలో ఉన్నారు, కానీ మీ ఆధీనంలో మనస్సు లేదు. అందుకే మీ జీవితంలో రకరకాల సమస్యలు, బాధలు, కష్టాలు, నష్టాలు ఇన్ని రకాలు జరుగుతున్నాయి. మరి కబీరు మనస్సుని అధీనంలో ఎందుకు ఉంచుకోమన్నారు? ఎందుచేతనంటే "మనస్సుని బట్టే మీ జీవితం ఆధారపడి ఉంది.". మానవుని విషయంలో మనస్సుది చాలా ప్రముఖ పాత్ర. ఎందుచేతనంటే మనస్సు మనకి కనిపించదు కానీ అదే ముఖ్యపాత్ర పోషిస్తుంది.

కారణం మనస్సు చెప్పినట్టే దేహం పని చేస్తుంది, ఇంద్రియాలు పనిచేస్తాయి. ఇంద్రియాలు అంటే ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలు, దేహం ఇవన్నీ కూడా మనస్సును బట్టే పని చేస్తున్నాయి. మీరేం అనుకుంటారు అంటే? కళ్ళు దానికవే చూస్తున్నాయి, చెవులు దానికదే వింటున్నాయి, నోరు దానికి అదే మాట్లాడుతుంది, చేతులు వాటికవే పని చేస్తాయని మీరు అనుకుంటారు. కానీ అన్నిటికీ కారణం మనస్సే.

అందుకే కబీర్ ఏమన్నాడు అంటే? మనస్సుని నీ ఆధీనంలో ఉంచుకో. నీ ఆధీనంలో మనస్సు లేకపోతే నువ్వు ఎంతో దుఃఖానికి లోను అవ్వాల్సి వస్తుంది. మనస్సే నీ అధీనంలో ఉంటే నువ్వు దుఃఖానికి లోను కావు అన్నాడు.

పురుషుల విషయంలో అయినా సరే, స్త్రీల విషయంలోనైనా సరే, గొడవలన్నీ కూడా మనస్సు అదుపులో లేకపోవడం వల్ల వస్తున్నాయి. మనస్సు అదుపులో ఉంటే ఏ గొడవలు ఉండవు. అంతేకాదు ఈ మనస్సు అన్నది ప్రక్క వాళ్ళతో ఎక్కువ కంపేర్ చేస్తూ ఉంటుంది. ప్రక్క వాళ్ళకి ఉన్నటువంటి బిల్డింగులు ఉండాలి, ప్రక్క వాళ్ళకి ఉన్నటువంటి కార్లు ఉండాలి, ప్రక్క వాళ్ళకి ఉన్నటువంటి వస్తువులు ఉండాలి. వాళ్ళకు ఉందే? నాకు లేదు అని బాధపడుతుంది మనస్సు.

కానీ వున్న దానితో తృప్తిగా ఉంటే మనస్సు అదుపులో ఉన్నట్టే. ఉండకపోతే నీ మనస్సు నీ అదుపులో లేనట్టే. గుర్తుపెట్టుకోండి ఇక్కడ ఇంకోటి కూడా చూడండి. ప్రక్క వాళ్ళకు ఉన్నవన్నీ కూడా నాకు ఉండాలి అనే భావం అందరికీ ఉంటుంది. చేసే పనులు ఇతరులు ఏమనుకుంటారో అని చేస్తారు. ఇది కూడా చాలా అనర్థాన్ని కలిగిస్తుంది. ఇతరులు ఏమనుకున్నా పట్టించుకోకుండా చేయగలిగితే మీరు చాలా గొప్పవాళ్ళు మీ మనస్సు మీ ఆధీనంలో వున్నట్టు లెక్క.

గుర్తుపెట్టుకోండి మానవుడికి దుఃఖం మనస్సు ఆధీనంలో లేకపోవడం వల్లనే. నువ్వు చేసే సేవలే నిన్ను గొప్పవాడిని చేస్తాయి తప్ప నువ్వు ఖర్చుపెట్టే కోట్లు నిన్నేమి గొప్పవాణ్ణి చెయ్యవని తెలుసుకోవాలి.

నేను నా చెప్పులు వంద రూపాయలు అంతకు మించి కొనను. కానీ మా పిల్లలు చూస్తే నాలుగు వేలు, ఐదు వేలు ఇంకా కొంచెం ఎక్కువే కూడా ఉంటాయి. అంతకంటే తక్కువ కొంటే వాళ్ళకు ప్రెస్టేజ్. సరే వాళ్ల ఇష్టం వాళ్ళది. ఎవరు దేనికోసం వచ్చారో! ఏ ఆత్మ ఏం చేయడానికి వచ్చిందో వాళ్ళ అనుభవాలు వాళ్ళవి.

నా వరకు మూడు, నాలుగు వేలు పెట్టి ఆ బూట్లు కొనే బదులు వంద రూపాయలు పెట్టి చెప్పులు కొన్నామనుకోండి. 2900 మిగిలినట్టేగా!

అది లోక కళ్యాణానికి ఖర్చు పెట్టొచ్చుగా. నేను అలా ఆదా చేసి ఇరువై ఏళ్ళ నుంచి ఈ కేంద్రాన్ని నడుపుతున్నాను. పత్రిగారు చెప్పారు కదా జ్ఞానాన్ని బోధించేటప్పుడు, ధ్యానాన్ని చెప్పేటప్పుడు డబ్బు ఆశించకూడదు అని.

అనుభవించిన వాడు గొప్పవాడు కాదు, లోక కళ్యాణానికి విని యోగించగలిగిన వాడే గొప్పవాడు. మనస్సు ఏమంటుంది? ఎవడికో ఇస్తే మనకేంటి అంటుంది. ఇంకో మనస్సు మనం తింటే మనకేం వస్తుంది, పదిమందికి పంచితేనే కదా ఏదైనా వచ్చేది అంటుంది. రెండు మనస్సులే. ఆ మనస్సు ఆ రకంగా ఉంది, ఈ మనస్సు ఈ రకంగా ఉంది. ఇలా ఆదా చేయడం వల్ల, కొన్ని లాభాలు కూడా వున్నాయి. నేను ఎక్కువ ట్రైన్స్ లో ప్రయాణం చేస్తాను. ఈ వంద రూపాయల చెప్పులు క్రింద పడేసి నేను పైన పడుకునే వాడిని.

అదే మూడువేల రూపాయలు బూట్లు కొన్నవాడు కింద పడేసి పైన పడుకుంటాడా? ఆలోచించండి? పైకి ఎక్కి పడుకుంటే వాడికి నిద్ర పడుతుందా? అస్తమాను క్రిందకు చూస్తాడు. చివరికి ఎందుకు వచ్చిన తిప్పలని ఆ చెప్పులు తీసి తలక్రింద పెట్టుకొని పడుకుంటాడు. అంతేకాదు ఎవడైనా అంత ఖరీదైనవి కొనుక్కొని గుడికి వెళ్ళారనుకోండి. చెప్పులు బయట వదిలి లోపలికి వెళ్తాడు. వీడి దృష్టి బయట ఉన్న చెప్పుల మీదే ఉంటుంది కదా? వాడు వెళ్ళింది దేనికి? దేవుడు కోసం. దృష్టి అంతా ఎక్కడుంటుంది? చెప్పుల మీద. అంటే "చిత్తం చెప్పుల మీద, భక్తి దేవుడి మీద." అదేం భక్తి? చిత్తం దేని మీద ఉంటే అదే భక్తి. వాడు మొత్తం మీద బయటికి వచ్చి ఆ బూట్లు చూసుకునేదాకా మనశ్శాంతి ఉండదు.

ఇప్పుడు నేనయితే అక్కడ పడేసి పోతాను. ఎవరైనా ఎత్తుకు పోయినా దానం అనుకుంటాను.

కబీర్ ద్వారా తెలుసుకున్న సందేశమేంటి? "మనస్సుని అదుపులో

పెట్టుకోవాలి." ఎలా అంటే? రెండు పనులు చేయాలి. ఒకటి 'శ్వాస మీద ధ్యాస' ఉంచి తీవ్ర ధ్యాన సాధన చేయాలి అంటే "కొన్ని నెలలు వరుసగా భీమవరం రావాలి." మీరు ఏదో ఒక నెల వచ్చి ఇంకో నెల మానేస్తే లాభం లేదు. మనస్సు మీ అదుపులోకి రావాలంటే ఖచ్చితంగా 3 రోజులు రావాలి. చెప్పేవన్నీ అర్థం చేసుకోవాలి. అప్పుడు మీరు ధ్యానం చాలా తీవ్రంగా చేస్తారు, మనస్సుని అదుపులో పెట్టుకుంటారు. నా లెక్క అయితే మినిమం ఆరు మాసాలు మానకుండా రావాలి. నేను కచ్చితంగా చెబుతున్నా మనస్సు అదుపులో ఉంచుకున్న వాడు అందరికన్నా గొప్పవాడు. అన్ని అనుకూలంగా ఉన్నప్పుడు సాధించవలసింది సాధించండి, జీవితాన్ని మార్చుకోండి, మనస్సు అదుపులో పెట్టుకోండి. మీ మనస్సుని అదుపులో ఉండడానికి మీరు తీవ్ర సాధన మానకూడదు.


## తటవర్తి దంపతుల Website ద్వారా పొందే సమాచారము

website address : www.tst.org.in

a) తటవర్తి దంపతుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల వివరములు మరియు Google Maps Location తెలుసుకోవచ్చు.

b) తటవర్తి దంపతుల మొత్తం పుస్తకాలు PDF రూపంలో కలవు. వాటిని ఉచితంగా Download చేసుకోవచ్చు. ఈ పుస్తకాలు తెలుగు, కన్నడ, హిందీ మరియు ఇంగ్లీషు భాషలలో వున్నాయి.

c) తటవర్తి దంపతుల సందేశాలు Concept వారీగా YouTube Play lists రూపంలో ఇవ్వడం జరిగింది.

d) తటవర్తి దంపతుల సందేశాల సారాంశము కొటేషన్స్ రూపంలో ఇవ్వడం జరిగింది.

e) తటవర్తి దంపతుల ఫోటోలు కూడా చూడవచ్చు.

5. భీమవరంలో ప్రతి నెలా 1, 2, 3 తేదీలలో జరిగే ఉచిత ఆత్మజ్ఞాన శిక్షణా తరగతుల రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన నెంబరు : **సింధూర, 8555995217**

::8::

**"దేవాలయాలకు వెళ్ళడం వల్ల అంటే గుడులకు వెళ్ళడం వల్ల దేవి ప్రతిమ అంటే ప్రతిరూపం కనిపిస్తుంది, తీర్థ స్థలాలకు వెళితే కేవలం నీరు కనిపిస్తుంది; నీకు ఉన్న స్వల్ప బుద్ధితో పలికే మాటల వలన పరమగతి ప్రాప్తించదు; గోచరం కాదు."**

**"ఎన్నో జన్మల నుంచి నిద్రపోతున్న ప్రజలకు గురువులు చెప్పే భగవత్ తత్వం అర్థం కాక బావిలో నీళ్ళు తోడే పాత్రలాగ బంధింపబడి జనన మరణ చక్రంలో తిరుగుతున్నారు. ఈ ప్రపంచంలో అటువంటి వారికి గురువు ఒక్కడే భరోసా ఇచ్చేవాడు, ఎందుచేతనంటే వేశ్య పుత్రుడికి తండ్రి ఎవరని చెప్పగలరు? అలాంటి స్థితిలో ఉన్న నేను వెతకగా వెతకగా.. సద్గురువుని పొందాను, ఈ జగత్తును విరోధించి సద్గురువు యొక్క అమృత వాక్కులు వినడానికి ప్రయత్నం చేశాను. చివరకు జనన మరణ చక్రం నుండి విడుదల పొందాను."**

ఎవరైనా సరే ప్రారంభంలో ఇంకా ఒక రకంగా చెప్పాలంటే ప్రారంభజన్మల్లో... ప్రారంభ జన్మలు అంటే సుమారు 300 జన్మల దాకా గుళ్ళకు వెళ్తూ ఉంటారు, చర్చిలకు వెళ్తూ ఉంటారు, మసీదులకు వెళ్తూ ఉంటారు. గుళ్ళకు వెళ్తే అక్కడ దేవి ప్రతిమ కనిపిస్తుంది అంటే "ప్రతిరూపం" కనిపిస్తుంది, అంతకన్నా ఏమీ ఉండదు. "అసలు రూపానికి" ప్రతిగా తయారు చేయబడిందే ప్రతిరూపం.

షిరిడి బాబా ఒకప్పుడు షిరిడీలో ఉండేవారు తర్వాత ఆయన శరీరాన్ని వదిలేశారు. అందుకని ఆయన యొక్క ప్రతిరూపాన్ని పాలరాతితో కానీ, ఏదో ఒక రాయితో గాని తయారు చేసి గుడిలో ఉంచి ఆరాధిస్తున్నారు.

శ్రీ కృష్ణుడు ద్వాపర యుగంలో ఉండేవారు, అందుకని ఆయన ప్రతిరూపం గుళ్ళల్లో ఉంచుతున్నారు. త్రేతాయుగంలో వుండే రాముని యొక్క ప్రతిరూపం గుళ్ళల్లో ఉంచి పూజిస్తున్నారు. ఎవరైనా ప్రారంభ జన్మల్లో గుడికి

వెళ్ళి ఆ ప్రతిరూపాన్ని దర్శించి, దైవాన్ని దర్శించాను అని తృప్తి పడతారు, అంతకన్నా ఆలోచించరు.

అలాగే తీర్థ స్థలాలకు వెళ్ళేవారు ఆ నదుల్లో మునిగితే పుణ్యం వస్తుందని భావించి వెళ్తూ ఉంటారు. ఆ నదుల్లో మునుగుతారు, స్నానాలు చేస్తారు, తరించిపోయానని అనుకుంటారు కానీ ఆ తీర్థ స్థలాలకు వెళ్ళడం వల్ల నీకు నీరు మాత్రమే కనబడుతుంది అని కబీర్ అన్నారు.

ఇంకా ఏం చెప్పారంటే నీకు ఉన్న "స్వల్ప బుద్ధితో" పలికే మాటల వల్ల నీకు "పరమగతి" లభించదు, ప్రాప్తించదు అన్నారు. ఇక్కడ స్వల్ప బుద్ధి అన్న పదం ఉపయోగించారు. స్వల్ప బుద్ధి వేరు, పరిపక్వ బుద్ధి వేరు. స్వల్ప బుద్ధితో వచ్చే మాటలు ఒక రకంగా వుంటాయి, పరిపక్వ బుద్ధితో మాట్లాడే మాటలు ఒకరకంగా ఉంటాయి. స్వల్ప బుద్ధితో తెలిసి తెలియని మాటలు వస్తుంటాయి, అంతా తెలిసినట్టు మాట్లాడతారు. తాను మాట్లాడేవన్నీ కరెక్ట్ అన్నట్టుగా మాట్లాడతారు, నాకే అంతా తెలుసన్నట్టు మాట్లాడతారు. నేను చేసే పనుల వల్ల నాకు ముక్తి వస్తుంది, మోక్షం వస్తుంది అంటూ ఉంటారు. నేను చేసే పూజల వల్ల, నేను చేసే తీర్థయాత్రల వల్ల, నేను చేసే పుణ్య కార్యాలవల్ల నాకు పరమగతి ప్రాప్తిస్తుంది అంటే మోక్షం లభిస్తుందని చెప్తూ ఉంటారు.

కానీ కబీర్ ఏమంటున్నారంటే అలాంటి మాటల వల్ల పరమగతి ప్రాప్తించదు. మానవుడి యొక్క ప్రవర్తన 300 జన్మల దాకా అలాగే ఉంటుంది, కానీ ఎన్ని చేసినా దుఃఖం మాత్రం పోదు.

చూడండి పత్రిగారు ఉన్నప్పుడు జ్ఞానం బోధించేవారు, ఎన్నో చెప్పేవారు, ఎన్నో సూక్ష్మాలు చెప్పేవారు, మన సందేహాలు నివృత్తి చేసేవారు. ఇప్పుడు ఆయన ప్రతిరూపాన్ని పట్టుకుంటే ఏమన్నా చెబుతుందా? ఏమీ చెప్పదు కదా? ఇప్పుడు చెప్పండి గుడిలోకి వెళ్ళి ప్రతిరూపాన్ని ఆరాధించడం వల్ల ఏమైనా ప్రయోజనం ఉందా? మరి ఎందుకు వెళ్తున్నారు? అదొక నమ్మకం

మాత్రమే, కబీరు అదే చెప్తున్నారు. గుడిలోకి వెళ్తే ప్రతిమ కనిపిస్తుంది, అంటే ప్రతిరూపం కనిపిస్తుంది అంతకన్నా ఏమీ లేదు అన్నారు.

ఇలా ఎన్నో జన్మల నుంచి నిద్రపోతున్నారు. రాత్రి ఒక్కటే కాదు, పగలు కూడా అందరూ నిద్రపోతూనే ఉన్నారు. అలా నిద్రపోతున్న వారికి ఒకవేళ సద్గురువులు లభించినా వాళ్ళు చెప్పే భగవత్ తత్వం అర్థంకాదు. ఇలాంటి వాళ్ళకి, ఇన్ని జన్మల్లో ఉన్న వాళ్ళకి పత్రిగారు వచ్చి "విగ్రహం దేవుడు కాదు, ఆత్మ దేవుడు" అని ఆ భగవంతుని యొక్క తత్వాన్ని చెప్తే అర్థం కావడం లేదు.

ఇప్పుడు ధ్యానంలోకి వచ్చిన వాళ్ళు కూడా ఆత్మే దేవుడు, నువ్వు ఆశ్రయించవలసింది ఆత్మను అని చెప్పినా అర్థం కాని వాళ్ళు చాలామంది ఉన్నారు. ఏ ఆత్మతత్వాన్ని ఆ గురువు బోధిస్తాడో! అది అర్థం కాకపోతే వాళ్ళు మూడు వందల జన్మలు కంటే తక్కువ వున్నట్టు. ఏదో రోగాల కోసం ధ్యానంలోకి వచ్చారు అంతే తప్ప వారు భగవంతుడు కోసం, ముక్తి, మోక్షం కోసం రాలేదు. వారు అలా మూడు వందల జన్మలు ఎలా గడిపేస్తారంటే బావిలో ఉన్నటువంటి నీళ్ళు తోడే బకెట్ లాగా బంధింపబడి ఉన్నారు.

బావిలో చూడండి తాడు కట్టి బకెట్ వేస్తారు. నీళ్ళు తోడడం అయిపోయాక దాన్ని అక్కడే ఉంచేస్తారు. అలా ఎన్నాళ్ళున్నా అక్కడే ఉంటుంది. అలాగే మానవులు ఆ బావిలో నీళ్ళు తోడే బకెట్‌లా ఎన్నో జన్మలు ఉండిపోతున్నారు. నేను చేసేదే కరెక్ట్, నేను చెప్పేదే కరెక్ట్ అని అనుకుంటూ అల్ప బుద్ధితో, స్వల్ప బుద్ధితో అదే ముక్తికి మార్గం, మోక్షానికి మార్గం అనుకుంటూ అలా జీవిస్తున్నారని కబీరు చెప్తున్నారు. ఇలా జీవించడం వల్ల చావడం, పుట్టడం, మళ్ళీ చావడం – మళ్ళీ పుట్టడం చేస్తూ ఈ జనన మరణ చక్రంలో చిక్కుకుపోయారు. అలా చిక్కుకుపోయిన వారికి గురువు ఒక్కడే భరోసా ఇచ్చేవాడు.

మీరు కూడా ఇంతకాలం అలా చిక్కుకుపోయి ఉన్నవాళ్ళే. మీకు

మొత్తం మీద ఇప్పుడే ఆ గురువు లభించాడు. ఆ భగవత్ తత్వాన్ని అంటే ఆత్మ తత్వాన్ని బోధించేవాడే సద్గురువు. ఎందుచేతనంటే వేశ్య పుత్రునికి తండ్రి ఎవరని చెప్పగలరు? అది ఎవరి వల్ల కాదు. అందుకే ఇన్ని జన్మలు, ఇది అర్థం కాక బావిలో బకెట్ లాగా ఉండిపోయారు. అలాంటి స్థితిలో ఉన్న నేను వెతకగా, వెతకగా సద్గురువును పొందాను. చూడండి మీరందరూ ఎన్నో చూసి ఇది కాదు మీకు కావలసింది అని అనుకుంటూ తిరిగి తిరిగి చివరికి భీమవరం వచ్చారు.

ఒక సద్గురువు కాదు, ఇద్దరు సద్గురువుల్ని పొందారు. నాకు కావాల్సింది ఇదే, పొందవలసింది ఇదే, సరైన మార్గంలోకి వచ్చాను, సరైన దారిలోకి వచ్చాను, సరైన గురువుని పట్టుకున్నాను అన్నది అర్థమయ్యింది. మీరు రావడమే కాదు వచ్చిన తర్వాత "ఈ జగత్తును విరోధించి" సద్గురువు యొక్క అమృత వాక్కులు వినడానికి ప్రయత్నం చేస్తున్నారు.

ఈ జగత్తును విరోధించి అంటే ఇక్కడికి వచ్చిన తర్వాత మీ ఇంటి దగ్గర ఎన్నో ఒత్తిళ్ళు ఉంటాయి. నీకు ఇంకేం పని లేదా? అక్కడికి వెళ్ళి కూర్చుంటున్నావు? ఏదో ఒకసారి వెళ్ళొచ్చావు చాలదా? ప్రతినెలా వెళ్తావు? అంటారు. అయినా సరే మీరు వాటినేమి లెక్క చేయరు, పట్టించుకోరు, వాళ్ళు చెప్పినా వినరు. అలా సద్గురువు దొరికాక ఇంకా ఎవరేం చెప్పినా వినరు. నాకు కావాల్సింది దొరికింది, నేను రావాల్సిన మార్గంలోకి వచ్చాను అంటారు.

నా దగ్గరికి వచ్చి అలా చెప్పేవాళ్ళు ఇప్పుడు ఎంతమంది ఉన్నారో? ఇంట్లో ఒప్పుకోవడం లేదండి, మా ఆయన ఒప్పుకోవడం లేదండి, మా ఆవిడ ఒప్పుకోవడం లేదండి అంటారు. ఎందుకు ఒప్పుకుంటారు? వాళ్ళు 100 నుంచి 150 జన్మల్లో ఉన్నారు. మీరు 350 జన్మల్లో ఉన్నారు. మీకు తెలిసింది వాళ్ళకేమి అర్థమవుతుంది? అందుకే మీరు చెప్పేది వాళ్ళు వినరు.

ఇందులోకి రావడం అంటే జగత్తుని విరోధించాలి, అంత తేలిక కాదు, అదే చెప్తున్నారు కబీర్. అందరూ ఆ సద్గురువు యొక్క అమృత వాక్కులు

వింటున్నారు? కదా? ఎంత శ్రద్ధగా వింటున్నారు, వినడమే కాదు, వ్రాసుకుంటున్నారు. వ్రాసుకోవడమే కాదు మళ్ళీ మళ్ళీ మననం చేసు కుంటున్నారు, మననం చేసుకోవడమే కాదు, అర్థం చేసుకుంటున్నారు. అర్థం చేసుకోవడమే కాదు, ఆచరించే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే అంత విరోధించి ఇక్కడికి వస్తున్నారంటే? 350 జన్మలు దాటకపోతే మీరు భీమవరంలో అడుగు పెట్టలేరు.

చెప్పిన మాటలు తూచా తప్పకుండా పాటిస్తే, జనన మరణ చక్రం నుంచి బయట పడతారు, చివరికి మోక్షమే పొందుతారు. మీరు మోక్ష మార్గంలోకి వచ్చారు, ఈ సాధన చేసి చివరికి మోక్షాన్ని పొందుతారు. కబీర్ ఎంత అద్భుతంగా చెప్పారు చూడండి. ఇదే చివరకు ప్రతి ఒక్కరి జీవితంలో జరిగేది.

పత్రిగారు పరిచయం కాకముందు నేనూ మామూలు భక్తుడిని కాదు "వీరభక్తుడిని". మీరు గుళ్ళకి వెళ్ళేవారు. కానీ నేను మా రైస్ మిల్ ప్రక్కన మందిరమే కట్టించాను. అలాంటిది నాకు సద్గురువు పత్రిగారు దొరికారు, సత్యాన్ని చెప్పారు. నేను సత్యం కోసమే జన్మ తీసుకున్నాను, ఎప్పుడైతే గురువు వచ్చి చెప్పారో వెంటనే అర్థమైంది, ఈ మార్గంలోకి వచ్చాను.

ఈ ఆత్మ మార్గంలోకి, ధ్యాన మార్గంలోకి వచ్చిన తర్వాతనే ఆ "మోక్షం" అన్నది ప్రాప్తిస్తుంది. ఈ మార్గంలోకి వచ్చి, మీరు బాగా శ్రద్ధ పెట్టి, తీవ్రాతి తీవ్రంగా ధ్యానం చేస్తే ఖచ్చితంగా ఈ జన్మే ఆఖరి జన్మవుతుంది.

::9::

**"ఎవరైతే కాశీలో ఇల్లు కట్టుకొని నివసిస్తూ ఉంటారో! స్వచ్ఛమైన గంగా జలాన్ని త్రాగుతూ ఉంటారో! వారు కూడా ఆత్మతత్వం తెలియకుండా ముక్తి పొందలేరు."**

దీన్నిబట్టి మనకేం అర్థం అవుతుంది అంటే దుఃఖంలోంచి బయట పడాలి అంటే ముక్తి పొందాలి అంటే ఖచ్చితంగా ఆత్మతత్వం తెలుసుకోవాలి, ఆత్మజ్ఞానం పొందాలి.

మనమంతా ఆ పనే ఇప్పుడు చేస్తున్నాము. ఆత్మ గురించి, ఆత్మజ్ఞానం గురించి మార్నింగ్ జూమ్‌లో, భీమవరంలో విశేషంగా తెలుసుకుంటున్నాం.

చాలామంది కాశీ వెళ్ళి వస్తేనే పుణ్యం అంటారు. కానీ కబీర్ ఏమంటున్నారంటే కాశీలో ఇల్లు కట్టుకొని అక్కడే కాపురం ఉంటున్నా, అక్కడ లభించే స్వచ్ఛమైన గంగాజలాన్ని త్రాగినా సరే. (చాలామంది కాశీ వెళ్ళిన వాళ్ళు ఒక చిన్న బిందె నిండా గంగాజలాన్ని పట్టుకొస్తారు. అది పుణ్యమని కొద్ది కొద్దిగా అందరికీ తీర్థం కింద పంచిపెడతారు. కొంతమంది పూజ మధ్యలో పెట్టుకొని వాళ్ళు రోజు త్రాగుతూ ఉంటారు. అంత పవిత్రమైనదని, అంత పుణ్యం అని భావిస్తూ ఉంటారు.)

అలాంటి గంగాజలం వాళ్ళు ప్రతిరోజు త్రాగుతున్నా కూడా ముక్తిని పొందలేరని ఆయన చెప్తున్నాడు. అర్థం చేసుకోండి, ఎవరు ముక్తిని పొంద గలరు? అంటే ఆత్మతత్వం తెలుసుకున్నవారు, ఆత్మజ్ఞానం అనుభవ పూర్వకంగా పొందినవారు.

మనమంతా "శ్వాస మీద ధ్యాస" ఉంచి ఆత్మ మీద దృష్టి వుంచు తున్నాము. అలా గంటలు, గంటలు ఆ స్థితిలో ఉండిపోతున్నాము. ధ్యానంలో కళ్ళు మూసుకుంటే దేహంలో ఉంటాము, వెంటనే ఆలోచనలు వస్తాయి, ఆలోచించేది మనస్సు కాబట్టి అక్కడ మనస్సుతో ఉన్నట్టు లెక్క. అప్పుడు

ఆలోచనలు కట్ చేసి "శ్వాస మీద ధ్యాస" పెట్టినప్పుడు మళ్ళీ మెల్లిగా ఆలోచనలు తగ్గి ఆలోచనలు లేని స్థితికి వెళ్తాము. అటువంటి ఆలోచనలు లేని స్థితిలో ఉండేది ఆత్మే కాబట్టి ఆత్మతో ఉంటాము. అలా ఎవరైతే గంటలు గంటలు ఆస్థితిలో ఆత్మతోటి ఉండిపోగలుగుతారో వాళ్ళకి నెమ్మది నెమ్మదిగా ఆత్మ లక్షణాలు వస్తాయి. ఆత్మ యొక్క గొప్ప లక్షణం ఏమిటి అంటే "జ్ఞానం."

మ్యాగ్నెట్ తో ఇనుపముక్క ఉంటే మ్యాగ్నెట్ యొక్క లక్షణం ఇనుప ముక్కకు ఎలా వస్తుందో! అలాగే ధ్యానంలో ఆత్మతో ఉన్నప్పుడు ఆ జ్ఞానం వారికి వస్తుంది. ఆ జ్ఞానం అపారంగా వచ్చినప్పుడు కర్మలు దగ్ధమవుతాయి, కర్మలు లేనప్పుడు జన్మే ఉండదు.

మరి మనమంతా ఆ పనే చేస్తున్నాము. ఇది చేయకుండా మనం కాశీ వెళ్ళినా, కాశీలో కాపురం పెట్టినా, ఆ గంగా జలాన్ని రోజు త్రాగుతున్నా ఆత్మతత్వం తెలియకుండా, ఆత్మజ్ఞానం పొందకుండా మోక్షం పొందడం అన్నది అసాధ్యం అని కబీర్ అన్నారు.

ఆయన గంగా జలాన్ని త్రాగితేనే నీకు అంత ముక్తి మోక్షం వస్తే! ఆ నదిలో ఎప్పుడూ ఉండే చేపకి ఎప్పుడో మోక్షం రావాలంటారు.

అందుచేత ఇలాంటి వాటి వలన ఏమి ప్రయోజనం లేదని ఆయన చెప్పడం జరిగింది. అంతే కాదు ఇంకా కొంతమందికి ఉన్న మూఢనమ్మకం ఏమిటంటే? కాశీలో మరణిస్తే అది కూడా ముక్తి వస్తుందని భావిస్తారు. అందుకే చాలామంది చివరి రోజుల్లో వార్ధక్యం వచ్చినప్పుడు కాశీలో ఉంటూ అక్కడే మరణించడానికి ఎంతోమంది ప్రయత్నిస్తూ ఉంటారు.

కబీర్ ఏమన్నారంటే "హృదయంలో కఠోరత్వాన్ని ఉంచుకొని, దుర్మార్గాన్ని, దుష్టత్వాన్ని ఉంచుకొని కాశీలో మరణించినా నరకం నుంచి తప్పించుకోలేరు."

కొంతమందికి కఠిన హృదయాలు ఉంటాయి. చాలా కఠినంగా

వ్యవహరిస్తూ ఉంటారు.  చిన్న తప్పుకు కూడా పెద్ద శిక్ష వేస్తూ ఉంటారు. వాళ్ళ శత్రుత్వం ఎన్ని సంవత్సరాలు గడిచినా కూడా ఆ పగ చల్లారదు. అవకాశం దొరికితే వాళ్ళు విశ్వరూపం చూపించి అవతల వాళ్ళకి నరకం చూపిస్తారు. అలాంటివాళ్ళు నరకం పొందవలసిందే తప్ప ముక్తి ఎక్కడ వస్తుంది.

అందరూ అదే చెప్తారు హృదయాన్ని శుద్ధి చేసుకోండి.  మరి ఇలాంటి మహానుభావులు ఇచ్చిన సందేశాన్ని బట్టి మనం ఆ ప్రయత్నమే చేస్తున్నాము. పత్రిగారు "యాభైవేల పుస్తకాలు" అధ్యయనం చేశారు.  ఆయన ఒకప్పుడు పురాణాలేంటి, ఉపనిషత్తులేంటి, వేదాలేంటి, రకరకాల మతగ్రంథాలు ఏంటి ఎన్నో పుస్తకాలు అంటే యాభైవేల పుస్తకాలు చదివానని చెప్పారు.  మరి వాటిలోని సారాన్ని గ్రహించి ఆ సారాన్ని మనకి 50–60 పుస్తకాలలో ఇచ్చారు.

అవి చదివితే చాలండి.  వాటిని అర్థం చేసుకోగలిగితే సరిపోతుంది. పత్రిగారు చెప్పినవి కూడా చదవచ్చు. మనకవి బాగా అర్థం కావాలంటే మన బుద్ధి బాగా వికసించాలి.  ఎంత వికసిస్తే ఆయన చెప్పిన విషయాలు మనకు అంత బాగా  అర్థం అవుతాయి, అంత బాగా ఆచరించగలుగుతాము. అందుచేత కాశీలో మరణించిన కూడా లాభం లేదు.  కాశీలో నివాసం ఉంటున్నవారు ఎంతమంది జనాభా అక్కడ లేరండి? అక్కడే పుడుతున్నారు, అక్కడే చనిపోతున్నారు, అందరికీ ముక్తి వచ్చేస్తుందా? అంటే రాదని చెప్పవచ్చు.

అందుకే  మనలో ఉన్న చెడంతా తొలగించుకోవాలి అని చెప్తున్నాను. తీవ్ర ధ్యాన సాధన చేసి, సాత్వికమైన శాకాహారం తీసుకుంటే మనలో ఉన్న చెడు అంతా మనం తొలగించుకోవచ్చు.   గొప్ప వాళ్ళు కూడా ఆ విషయమే చెప్తున్నారు. అందుచేత మనలో ఉన్నటువంటి చెడుని సరి చేసుకోవాలి.  చెడు సరి చేసుకోకుండా ఎన్ని పనులు చేసినా ఎన్ని గొప్ప పనులు చేసినా ఉపయోగం లేదు.

ఇంకా కబీరు ఏమని చెప్పారంటే  "నీటిలో స్నానం చేయడం వలన

సద్గతి లభిస్తే నిత్యం నీటిలో ఉండే చేపలకి లభించాలి.”

సద్గతులు అంటే ఉన్నతమైన లోకాలు ప్రాప్తించేటట్లయితే నీటిలో ఉండే చేపలకు కూడా లభించాలి. నీటిలో స్నానం చేయడం వలన సద్గతే లభిస్తే చాలామంది పుష్కరాలలో స్నానం చేస్తూ ఉంటారు. కొంతమంది అన్ని నదుల పుష్కరాలలో కూడా స్నానం చేస్తారు.

ఇంకా ఏమన్నారంటే ఆయన “ఏ విధంగానైతే నీటిలో ఉండే చేపలకి మోక్షం లభించదో! అదేవిధంగా మనుషులు తీర్థ స్థలాలలో స్నానం చేయడం వల్ల మోక్షాన్ని పొందలేరు” అన్నారు.

చాలామంది ఇవన్నీ చేస్తే చాలు అనుకుంటారు. కాని నీకు చెడు జరగకూడదు, కష్టాలు రాకూడదు అంటే నీలో చెడు లేకుండా చేసుకో! నీలో చెడు లక్షణాలు, చెడు గుణాలు ఉండకూడదు. అప్పుడు నువ్వు చెడు పనులు చేయవు, కష్టాలు రావు.

సృష్టిలో కర్మ సిద్ధాంతం అనేది ఒకటి ఉంది అని తెలుసు కోవాలి. ఎటువంటి కర్మ చేస్తే అలాంటి ఫలితం అనుభవించాలని తెలుసుకోవాలి. అంటే నువ్వు నీటిలో మునిగినదాన్ని బట్టి లేదు, నువ్వు చేసిన కర్మలని బట్టి నీ జీవితం ఉంటుంది’ అని తెలుసు.

నువ్వు మాట్లాడే మాటలు, నువ్వు చేసే పనులను బట్టి నీ జీవితం ఆధారపడి ఉంటుంది. అది తొలగించుకోకుండా నువ్వు ఎన్ని నదుల్లో మునిగితే ఉపయోగమేముంది? నిజంగా నదుల్లో స్నానం చేస్తే శరీరం శుద్ధి అవుతుంది, కాని శుద్ధి చేసుకోవాల్సింది శరీరాన్ని కాదు, మనస్సుని శుద్ధి చేయాలి, మనసులో ఉన్న మలినాన్ని తొలగించుకోవాలి. వాడు తప్పులు చెయ్యడు, కష్టాలు రావు. ఇవన్నీ చెప్పడమే కబీర్ యొక్క ఉద్దేశం.


కబీర్ ఇంకా

“మనసులో మలినాలు పెట్టుకొని తీర్థాలలో స్నానం చేసినప్పటికీ

అతడు వైకుంఠాన్ని చేరలేడు. మళ్ళీ మళ్ళీ జన్మించడం కోసం రావాల్సిందే.” అన్నారు.

తీర్థాలలో స్నానం చేస్తే భూమిమీదకు రారేమో అనుకుంటారు. కానీ నువ్వు ఎన్ని తీర్థాలలో స్నానం చేసినా వైకుంఠం చేరకుండా, సత్యలోకం చేరకుండా భూమి మీదకు వస్తూనే ఉంటావు అన్నారు.

భూమి మీదకి రాకుండా ఉందాలంటే జ్ఞానం సంపాదించుకోవాలి, కర్మలన్నీ రహితం చేసుకోవాలి. ఎప్పుడైతే కర్మలన్నీ పోతాయో ఇంకా రావాల్సిన అవసరం లేదు. అదే కబీర్ చెప్పేది.



::10::

**"స్వయంకృతాపరాధం అంటే మనకు మనం చేసుకున్న తప్పుల వల్లే దుఃఖాన్ని పొందుతున్నాం."**

కబీర్ ఏమన్నారు అంటే మనకు మనం చేసుకున్న తప్పులు వల్లే దుఃఖాన్ని పొందుతున్నాం అన్నారు.

అంటే మన దుఃఖానికి కారణం మనమే అని చెప్పడం జరిగింది.

కబీర్ చెప్పినట్టుగానే పత్రి గారు కూడా "నీ వాస్తవానికి నీవే సృష్టికర్తవు" అన్నారు. అంటే నీ జీవితంలో జరిగే వాటికి కారణం నువ్వే అని చెప్పడం జరిగింది.

ఎందుచేతనంటే ఎవరి జీవితమైనా వారు చేసే పనుల వల్ల, లేకపోతే మాటల వల్ల జరుగుతుందని తెలుసుకోవాలి. మంచి చేసిన వారికి మంచి జరుగుతుంది, చెడు చేసిన వారికి చెడు జరుగుతుంది.

చెడు జరుగుతుంది అంటే వారు చేసుకున్న తప్పులు, పాపాలే కానీ ఇంకేమీ కాదు. అంటే వచ్చిన కష్టాలకు కారణం వారి స్వయంకృత అపరాధమే.

ఎందుచేతనంటే ప్రస్తుతం లోకంలో ప్రతి ఒక్కరూ సుఖభ్రాంతితో జంతువులను, పక్షులను, జలచరాలను హింసించి చంపి బక్షిస్తున్నారు. ఈ మధ్యకాలంలో జీవుల హింస మరీ ఎక్కువైపోయింది. ప్రతి ఫంక్షన్ కు, ప్రతీ కార్యక్రమానికి ముందుగా జీవులను చంపడం ఎక్కువైపోయింది. ఏ చిన్న ఫంక్షన్ చేసుకున్నా మాంసాహారం లేకుండా ఏ వేడుక చేయటం లేదు. దానికి ముఖ్య కారణం సుఖభ్రాంతి.

అందుకే బుద్ధుడు **"పాపం చేసేటపుడు ఎవరికైనా సుఖభ్రాంతి ఉంటుంది. కాని ఆ పాపఫలితం అనుభవించేటపుడు మాత్రం జీవితం కడు దుర్భరంగా ఉంటుంది"** అన్నారు.

ఎందుచేతనంటే ఎవరైనా సుఖభ్రాంతి తోటే హింస చేస్తున్నారు,

కానీ సృష్టిలోని కర్మ సిద్ధాంతం ప్రకారం హింస చేసినవాడు సమయ సందర్భాను సారంగా దాని ఫలితం అనుభవించాలి. సృష్టిలోని కర్మ సిద్ధాంతాన్ని అనుసరించి ఎటువంటి హింస చేస్తే అలాంటి కష్టం అనుభవించవలసిందే అని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. అందుచేత హింస చేస్తేనే కష్టాలు వస్తాయి, హింస చేయకపోతే ఎటువంటి కష్టాలు రావు. అందుచేత జీవితంలో మానవుని కష్టాలకు కారణం వారి స్వయంకృత అపరాధమే.

అంతేకాదు అరిషడ్ వర్గాలు అదుపులో లేకపోవడం వల్ల, రకరకాల కోరికలు నెరవేర్చుకోవాలని చెయ్యకూడని పనులు చేస్తూ, వాటి ఫలితంగా కష్టాలు తెచ్చుకొని బాధపడడం స్వయంకృతఅపరాధమే.

నేను కోరికల వల్ల నష్టాలు అని ఒక పుస్తకమే వ్రాయడం జరిగింది.

అలాగే చూసిన ప్రతి దాని మీద ఉన్న వ్యామోహంతో వాటిని పొందాలని చేయకూడని పనులు చేయడం వల్ల వచ్చే కష్టాలు కూడా స్వయంకృత అపరాధమే.

అలాగే విపరీతమైన కోపం అదుపు చేసుకోలేకపోవడం వల్ల ఇతరులను దూషించడం, తిట్టడం, బాధించడం చేసి వారిని మనస్థాపానికి గురి చేయడం, చివరకు వాటి పర్యవసానంగా వచ్చే ఫలితాలకు తాను బాధపడడం కూడా స్వయం కృత అపరాధమే.

అలాగే ఎన్నో అంటే ధనమేకాదు, సమయము, వాక్కు, శక్తి లాంటివి ఇవ్వగలిగే స్థితిలో ఉన్నా లోభం కారణంగా ఇవ్వలేకపోవడం వల్ల ఈ జన్మలోనే కాదు మరుజన్మలో కూడా సరైన జీవితం లేక  బాధలు పడడం స్వయంకృత అపరాధమే.

అలాగే మంచి పదవులు ఉన్నా, ధనం ఉన్నా, ఉద్యోగం ఉన్నా గర్వంతో చేయకూడని పనులు అంటే అక్రమాలు దౌర్జన్యాలు చేసి వాటి ఫలితంగా కష్టాలు, నష్టాలు, అవమానాలు అనుభవించడం స్వయం కృత

అపరాధమే.

అలాగే అసూయతో ఇతరులను ద్వేషించడం, వారి పనులను చెడగొట్టాలని ప్రయత్నించడం, వారిని తప్పుదారి నడిపించడం లాంటి పనులు చేసి వాటి ఫలితంగా కష్టాలు తెచ్చుకోవడం కూడా స్వయం కృత అపరాధమే.

ఇలా మనం చెప్పుకుంటూ పోతే సమాజంలో మానవులు ఎన్నో తప్పులు పాపాలు చేయడం మనం చూస్తున్నాం.

మానవుల్లో ఈ రకమైన ప్రవర్తన ఉంది అంటే వారిలోని అనేక రకాల చెడే కారణం.

అంతేకాదు కబీర్ ఏమన్నారంటే మానవులు స్వయంగా తమ ఆత్మతత్వాన్ని మర్చిపోయి, సంసారం యొక్క మాయామోహంలో పడి తప్పులు చేస్తూ దుఃఖంలో జీవిస్తున్నారని అన్నారు.

చూడండి అందరూ ఆత్మలే కానీ దేహమే నేననుకుంటూ, దేహ సంబంధమైన సంసారంలో ఇరుక్కొని ఆ సంసారం కోసమే జీవితమంతా వెచ్చిస్తున్నారు, ఆత్మ గురించి ఆలోచించట్లేదు. ఆత్మైన వారి గురించి ఏమీ చేయడం లేదు, ఆత్మకి ఏది లాభిస్తుందో తెలుసుకోవడం లేదు, ఆత్మ ఉన్నతికి ఏం కావాలో ఆ కృషి చేయడం లేదు, ఎంతసేపు నేను దేహమనే భ్రమలో పడిపోయారు, ఈ దేహం ద్వారా కలిగిన ఈ మాయా సంసారంలో పడి చెయ్యకూడని పనులు చేస్తూ, తప్పులు చేస్తూ, పాపాలు చేస్తూ, అధర్మంగా వ్యవహరిస్తూ వాటి ఫలితంగా వచ్చే బాధలు, సమస్యలు, కష్టాలు అనుభవిస్తూ నా జీవితం ఇలా అయిపోయిందని బాధపడుతున్నారు. ఇదంతా స్వయం కృతాపరాధమే.

జన్మించిన తర్వాత శరీరం నేననుకుంటూ, నేను ఎవరికి జన్మించానో వారు నా తల్లిదండ్రులు అనుకుంటూ, వారి కులమే నా కులం అనుకుంటూ, వారి మతమే నా మతం అనుకుంటూ, వారి కుటుంబమే నా కుటుంబం

అనుకుంటూ, పుట్టినది సుఖపడడం కోసం అనుకుంటూ, సుఖ పడాలంటే డబ్బు సంపాదించాలనుకుంటూ, జీవితమంతా సంపాదిస్తూ, సంపాదించడం కోసం తప్పులు చేస్తూ, సంపాదించిన ధనంతో సుఖాలు అమర్చుకుంటూ, సుఖాలు అమర్చుకోవడం అంటే మంచి మేడ కట్టడం, మంచి డెకరేషన్ చేయడం, కార్లు, ఏసీలు ఇలా ఒకటేంటి మంచి వస్తువులు, బట్టలు ఇలా ఎన్నో సమకూర్చుకుంటూ, తనకున్నవి అందరికి షో చేస్తూ, నేనే గొప్పదాన్ని, నేనే గొప్పవాడిని అని అహంకరిస్తూ, ఒకవేళ లేకపోతే లేవని బాధపడుతూ, ఉన్న వాళ్ళని చూసి అసూయ పడుతూ, అందరిలా నా జీవితం ఉండాలని పోటీపడుతూ, చేసిన తప్పులకి పాపాలకి కష్టాలు అనుభవించడం అంతా స్వయంకృతాపరాధమే.

అంతేకాదు అంతటా వేరు అనే భావం ఉండడం వల్లే ద్వేషిస్తున్నారు, అసూయ పడుతున్నారు, వాడికంటే అధికులం కావాలి అనుకుంటున్నారు, కక్ష కడుతున్నారు, పగ పడుతున్నారు, ప్రతీకారం తీర్చుకోవాలి అనుకుంటున్నారు, చెయ్యకూడని పనులు చేస్తున్నారు, అధర్మంగా వ్యవహరిస్తున్నారు, సృష్టి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారు, దాని ఫలితంగా కష్టాలు తెచ్చుకుంటున్నారు. ఇది అంతా స్వయంకృతాపరాధమే.

అందుకే కబీరు నీ ఆత్మ తత్వాన్ని మర్చిపోయి సంసార వ్యామోహంలో పడి దుఃఖంతో జీవిస్తున్నావు అన్నారు.

అందుచేత ఈ స్థితి నుంచి బయటపడాలి అంటే మానవులు ముందు తమలోని చెడు తొలగించుకోవాలి దానికి తీవ్రమైన "శ్వాస మీద ధ్యాస" ధ్యానం చేయాలి, దానితోపాటు సాత్వికమైన శాఖాహారం తీసుకోవాలి.

::11::

పత్రిగారు కబీరు లాంటి గొప్ప వారి యొక్క సందేశాలు ఏరి ఏరి మనకి ఇచ్చారు. అవి మనకు చాలా చాలా ముఖ్యం కాబట్టి ఆ పుస్తకాలు చదివితే చాలు మొత్తం జ్ఞానమంతా అందులోనే ఉంటుంది.

ఒక సందర్భంగా పత్రిగారు ఏమన్నారంటే మీరు నేను ఏదో నా సొంతంగా చెప్తున్నానని అనుకుంటారు. కానీ **"పూర్వకాలపు యోగులు, యోగీశ్వరులు, మహర్షులు, గొప్పవారు, ఏం చెప్పారో వాటినే మీకు గుర్తు చేస్తున్నాను, అంతకన్నా నేనేమీ చెప్పట్లేదని అన్నారు."**

ఆయన చెప్పిన ఆ మాట నన్ను చాలా ప్రభావితం చేసింది. అలా అయితే మనం కూడా అంత గొప్ప వారి సందేశాలు అధ్యయనం చేయాలని అర్థం చేసుకున్నాను. పత్రిగారి గొప్పతనం ఏమిటంటే అంతటి గొప్పవారు చెప్పిన సందేశాలు సూక్ష్మీకరించి మనకి అర్థమయ్యే రీతిలో వాడుక భాషలో వివరించారు.

ఆయన అలా శ్రీకృష్ణులవారు బోధించింది 700 శ్లోకాల భగవద్గీతలో ఎంపిక చేసిన 70 శ్లోకాలు అంతరార్థాలతో 'శ్రీకృష్ణ సందేశం' అనే పుస్తకం వ్రాశారు. ఈ 70 శ్లోకాలని అర్థం చేసుకుంటే భగవద్గీత అంతా చదివినట్టే అని ఆయన అన్నారు.

పత్రిగారు చెప్పింది నేను కొంచెం గుడ్డిగానే అనుసరిస్తాను. నేను ఆ 70 శ్లోకాలనే బట్టి పట్టి, వాటి తాత్పర్యాలు కూడా బాగా అర్థం చేసుకున్నాను. నిజంగా అంతకన్నా భగవద్గీత అంత ఎక్కువ ఫాలో అయ్యింది లేదు. కానీ భగవద్గీత మీద రెండు పుస్తకాలు వ్రాయగలిగాను. పత్రిగారి పరిచయం కాకముందు భగవద్గీత చదివితే అర్థం కాని నాకు "శ్వాస మీద ధ్యాస" ధ్యానం చేసి శ్రీ కృష్ణ సందేశం పుస్తకం చదివితే అంత బాగా అర్థమయ్యింది.

అలాగే శంకరాచార్యుల వారి భజగోవిందం, వశిష్టుల వారి యోగవాశిష్టం, వేమన, వీరబ్రహ్మేంద్రస్వామి, బుద్ధుడు, జీసస్ క్రైస్ట్ ఇలా వీరందరివి గ్రంథాల్లోని భోధల సారం ఏరి మనకు ఇచ్చారు. ఒకరకంగా గొప్పవారు చెప్పేవన్నీ సత్యం గురించే! ఆ సత్యాన్ని వారు వారి స్థాయిలో అనేక రకాలుగా వివరించారు. అందుకే పత్రి గారు "ఏకం సత్ విప్రా బహుదా వదంతి" అన్నారు. అంటే సత్యం ఒక్కటే కానీ దాన్ని ఎవరి స్థాయిలో వారు అనేక ఉదాహరణలతో నైపుణ్యంతో వివరించడం జరిగింది.

పత్రి గారు వ్రాసిన అవన్నీ చదవడం వల్లనే నేను ఏ సంస్థ వాళ్ళ దగ్గరికి వెళ్ళినా, ఆ సంస్థ స్థాపించిన వారి భోధల నుంచే ఈ ధ్యానం ఎందుకు చేయాలో వివరించడం జరుగుతుంది. అందుకే భారతదేశంలో ఎక్కడికి వెళ్ళినా మన సందేశాలకు ఆకర్షితులు అతున్నారు. ఇప్పుడు చెప్పే క్లాసుల్లో కూడా వాటినే వివరిస్తున్నాను.

పత్రిగారు ఓ సందర్భంగా ఏమన్నారంటే మనం కూడా ఆ సత్యాన్నే చెప్పాలి కానీ ఇప్పుడున్న సమాజానికి అర్థం అయ్యే విధంగా వివరించాలి అన్నారు.

అందుకే నేను ప్రస్తుత సమాజాన్ని బాగా గమనిస్తూ ఉంటాను. వాస్తవానికి దగ్గరగా ఉన్న ఉదాహరణలు, ఉపమానాలు చెప్తూ ఉంటాను. అలా చెప్పడం వల్ల అందరికీ బాగా అర్థం అవుతుంది. ఈ మధ్య ప్రకృతి గురించి ఒక సబ్జెక్టు చెప్తూ ప్రకృతి వైపరీత్యాలు ఎందుకు వస్తాయని చెప్తూ, లేటెస్ట్ గా వచ్చే భూకంపాలు, సునామీలు ఇవన్నీ ఉదాహరించానంటే మీరు అర్థం చేసుకోండి ఎప్పటివో ఉదహరించలేదు. నిన్న కాక మొన్న జరిగినవి చెప్తే ఎంత బాగా అర్థమవుతుంది.

ఎక్కడ చూసినా ఈ సునామీలు, భూకంపాలు ఇటువంటివే

వస్తున్నాయి. ప్రకృతి పగబట్టింది అనేటువంటి ప్రశ్న అందరిలోనూ మొదలైంది, సైంటిస్టులు రకరకాల కారణాలు చెబుతున్నారు. భూమి పొరల్లో ఏవో మార్పులు జరుగుతున్నాయి, భూకంపం వచ్చింది, అడవులు దహనం అవుతున్నాయి, ఎక్కడో ఆ కార్చిచ్చు బయలుదేరి అడవులన్నింటిని దహనం చేసిందని అంటూ ఉంటారు.

కాని అవి అన్నీ బాహ్యంగా కనిపించేటటువంటి కారణాలు. అసలైన కారణం ప్రకృతి ప్రకోపించడమే. ఎందుకంటే ప్రకృతి మీద జరిగే హింసే దానికి కారణం. ఈ జ్ఞానమార్గంలోకి రాని వారికి సమస్త జీవరాశి ప్రకృతిలో భాగం, ప్రకృతిలోని రూపాలే అన్న విషయం తెలియదు. ఆ ప్రాణుల మీద, ఆ జీవుల మీద జరిగే హింస ప్రకృతి సహించలేక ఆగ్రహించి తీసుకున్న ప్రతిచర్యే ఈ "ప్రకృతి వైపరీత్యాలు." అందుకే అన్ని దేశాల్లోనూ రకరకాల వైపరీత్యాలు. అందుచేత మీరు కూడా జ్ఞానవంతులు కావాలి అంటే ప్రకృతిని, ప్రకృతిలో జరిగే సంఘటనలని గమనిస్తూ ఉండాలి. అప్పుడు మీరు వాస్తవానికి దగ్గరగా చెప్పగలుగుతారు.

కబీర్ స్వయంకృతాపరాధం గురించి చెబుతూ **"మన జీవితంలో మనం పొందే దుఃఖానికి మనం చేసే అజ్ఞానపు చర్యలే కారణం, అంటే అజ్ఞానంతో చేసే మన పనులే మన దుఃఖానికి కారణం అని చెప్పారు."**

అజ్ఞానము అంటే మనం ఆత్మలైనా కూడా దేహం నేను అని భావించడం. మీరెంతకాలం దేహభావంతో ఉంటారో అంతకాలం మీరు అజ్ఞానంలో ఉన్నట్టే. నేను ఆత్మను అన్నదే మర్చిపోయారు.

అందుకే కబీర్ **"మనమే స్వయంగా మన ఆత్మ తత్వాన్ని మర్చిపోయి సంసారం యొక్క మాయా మోహంలో పడి దుఖంలో జీవిస్తున్నాము." అన్నారు.**

మానవులు ఎంత అజ్ఞానంలో జీవిస్తున్నారో ఆలోచించండి. ఈ

అజ్ఞానం నుంచి బయటపడితే కానీ ఈ దుఃఖం నుంచి బయటపడలేరు.

చూడండి ఒక కుక్క అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసుకొని వేరే కుక్క అనుకుని దాన్ని చంపబోయి చివరకు తానే మరణం పాలయింది.

ఇవి మనకు అర్థం అవ్వడానికి ఈ ఉదాహరణలు చదువుకోవాలి "అంతా నేనే- నేనే అంతా" అన్న స్థాయికి వచ్చేదాకా ఇవి చదువుతూనే ఉండాలి, తెలుసుకుంటూనే ఉండాలి. పత్రిగారు స్పష్టంగా చెప్పారు, ఆయన చెప్పిన మాటలు నాకు గుర్తుండిపోతాయి. ఎంతవరకు ఈ మార్గంలో ఉండాలి, ఈ ధ్యానం చేయాలి అన్నదానికి ఆయన ఏం చెప్పారంటే "అంతా నేనే- నేనే అంతా" అన్న స్థాయిలో నీ ప్రవర్తన మారేంతవరకు ధ్యానం చేయవలసిందే అన్నారాయన.

అలాగే పంచతంత్రంలోని ఒక కథ.

ఒక అడవిలో ఒక సింహం ప్రవేశించింది. అది తన ఇష్టం వచ్చినట్టు ఏ జంతువు కనబడితే దాన్ని చంపడం, తినడం చేస్తూ ఉంటే... అడవిలో జంతువులకి నిద్ర పట్టేది కాదు. ఎప్పుడొచ్చి మన మీద పడుతుందో! ఎప్పుడు మనల్ని చంపుతుందో! అని భయపడసాగాయి. అప్పుడు అవన్నీ ఒకచోట సమావేశమై చర్చించుకున్నాయి. మనం ప్రశాంతంగా బ్రతకాలి అంటే ఏదైనా ఉపాయం ఆలోచించాలి అనుకున్నాయి. మొత్తం మీద జంతువులన్నీ కలిసి ఒక నిర్ణయానికి వచ్చాయి. ఏమనంటే మనమే ఎవరో ఒకళ్ళం ప్రతిరోజు దానికి ఆహారంగా వెళ్దాం. అప్పుడు అది ఎవరి మీదికి పడితే వారి మీదికి రాదనుకొని ఆ సింహానికి చెప్పాయి.

ఓ మృగరాజా! నీవు మమ్మల్ని చంపడానికి శ్రమ పడక్కర్లేదు. ప్రతిరోజు మాలో ఎవరో ఒకరం నీకు ఆహారంగా వస్తాము, మమ్మల్ని బాధించవద్దు అని కోరుకున్నాయి.

అప్పుడు ఆ సింహం కూడా అనుకుందట, కష్టపడకుండా ఆహారం దొరుకుతూ ఉంటే మనకెందుకు వచ్చిందని వాళ్ళు చెప్పిన దానికి అంగీకరించింది. ఇలా ప్రతిరోజు ఒక్కో జంతువు ఆహారంగా వెళుతుంది. ఒకరోజు కుందేలు వంతు వచ్చింది, ఆ కుందేలు సింహం దగ్గరికి వెళ్తూ దారిలో ఆలోచించింది. ఈ సింహం పీడ వదిలించుకోవాలి, ఏం చేయాలని ఆలోచిస్తే దాని బుద్ధికి తెలివైన ఆలోచన వచ్చింది.

అప్పుడు అది సింహం దగ్గరికి వెళ్ళి రాజా ఈ రోజునుంచి నీ ఆటలు సాగవు. ఈ అడవిలోకి నీకు పోటీగా ఇంకొక సింహం ప్రవేశించింది అని అంది. అప్పుడు ఆ సింహం ఎవరు? ఎక్కడి నుంచి వచ్చింది? ఎక్కడుందో చెప్పు? ఇప్పుడే దాని అంతు చూస్తా అని కోపంతో ఊగిపోతూ అడిగింది.

అప్పుడు కుందేలు రండి చూపిస్తా అని ఆ అడవిలో ఉన్న ఒక పాడుబడిన బావి దగ్గరికి ఆ సింహాన్ని తీసుకువెళ్ళింది. అదిగో రాజా ఆ బావిలోనే ఉంది అంది. వెంటనే ఆ సింహం బావిలోకి తొంగి చూసింది. తొంగి చూస్తే ఏముంది? బావిలో ఇంకో సింహం ఉంది. దానికి వెంటనే కోపం వచ్చి, ఉండు నిన్ను ఏం చేస్తానో అని బావిలోకి దూకింది. అందులో పడి మరణించింది. అప్పుడు హమ్మయ్య దీని పీడ వదిలిపోయిందని కుందేలు అనుకుంది.

ఇక్కడ ఒక నీతి మాత్రమే కాదు, కొన్ని తెలుసుకోవాల్సిన విషయాలు ఉన్నాయి. సింహానికి అపారంగా దేహబలం ఉంది కానీ కుందేలుకి అంత దేహబలం లేదు కానీ దానికి బుద్ధి బలం ఉంది. ఇప్పుడు చెప్పండి ఈ రెండు బలాలలో ఏ బలం గొప్పది? అంటే బుద్ధి బలం గొప్పది అని చెప్పచ్చు. నేను అందుకే బుద్ధిని పెంచుకోండి అంటాను. బుద్ధిని పెంచుకోవాలంటే రెండు పనులు చేయాలి. 1."శ్వాస మీద ధ్యాస" ఉంచి తీవ్ర ధ్యానం చేయాలి.

2.సాత్వికమైన శాకాహారం కఠినంగా పాటించాలి.

మన సొసైటీలో 90% ఆహార నియమాలు సరిగ్గా పాటించకే ఎదగలేకపోతున్నారు, జ్ఞానం పొందలేక పోతున్నారు, బుద్ధి కూడా పెరగటం లేదు.

నేను ఎన్నోసార్లు ముందు మీ బుద్ధిని పెంచుకోండి. తర్వాత ఆ బుద్దే మిమ్మల్ని నడిపిస్తుంది అని చెప్తాను. సహజంగా మీరు చూడండి భార్యాభర్తల్లో భర్త దేహబలం ఉన్నవాడు. అందుచేత భర్తను భరించడం కొంచెం భార్యకి కష్టమే! అందుచేత భార్య ఎందుకు గొడవలు ఆయన ఏది చేప్తే, అది చేస్తే ఏ గొడవా లేదు అనుకుంటుంది. అలా అనుకునేవాళ్ళు చాలామంది ఉన్నారు.

ఒకావిడ భీమవరం రావడానికి భర్త ఒప్పుకోకపోతే ఆవిడ బుద్ధిని ఉపయోగించి భర్తను ఒప్పించి రాగలిగింది. ఆవిడ చెప్పే మాటలకి ఆయన ఆలోచనలో పడి మాట్లాడలేదు, ఆవిడ వచ్చేసింది. ఇప్పుడు చెప్పండి బుద్ధి అవసరమా? కాదా? అందుచేత ధ్యానం ద్వారా ఎవరైనా బుద్ధిని పెంచుకోవాలి.

పత్రిగారు ఏ మానవుడైన సంపాదించుకోవాల్సింది ఒకటి బుద్ధి, రెండు జ్ఞానం అన్నారు. ఈ రెండు భార్యాభర్తలు ఇద్దరికీ ఉంటే ఆ సంసారం స్వర్గమే. ఒకరికి ఉండి ఒకరికి లేకపోతే కష్టమే. బుద్ధి ఉంటే తెలివిని ఉపయోగిస్తారు. జ్ఞానం ఉంటే ఇద్దరు సమానమే అని తెలుసుకుంటారు, ఒకరినొకరు గౌరవించుకుంటారు, ఒకరికొకరు సహకరించుకుంటారు. అన్యోన్యంగా, సంతోషంగా జీవిస్తారు. అందుకే భార్యాభర్తలిద్దరూ ధ్యానంలోకి రావడం పూర్వజన్మ సుకృతం.

::12::

**"స్వయంకృత అపరాధం అంటే మనకు మనమే మన జీవితాన్ని దుఃఖమయం చేసుకోవడం."**

దానికి కారణం ఏమిటంటే మనం ఆత్మలై ఉండి కూడా ఆ ఆత్మతత్వాన్ని మర్చిపోయి నేను దేహం అనుకుంటూ ఆ దేహం ద్వారా కలిగిన సంసారం యొక్క మాయా మోహంలో పడి దుఃఖానికి లోనవుతున్నాము."

మనం కొన్ని ఉదాహరణలు చెప్పుకున్నాం.

- ఒక కుక్క అద్దాల గదిలో ప్రవేశించి తన ప్రతిబింబాన్ని వేరే కుక్కగా భావించి దాన్ని చంపాలనే ప్రయత్నంలో తానే చనిపోతుంది.
- అలాగే సింహం బావిలోని నీటిలోకి చూసి అందులో ఉన్న తన ప్రతి బింబాన్ని, వేరే సింహం అనుకుంటూ ఆ బావిలోకి దూకి మరణిస్తుంది.
- మత్తెక్కిన మదగజం అంటే బలిసిన ఏనుగు స్ఫటిక శిలపై తన ప్రతిబింబం చూసి అది వేరే ఎనుగని భావిస్తూ దానితో దెబ్బలాడాలని, తన దంతాలతో దాన్ని పొడిచి చంపాలని భావిస్తూ, ఆ స్ఫటికను తనదంతాలతో పొడుస్తూ ఘోరంగా దెబ్బతిని నాశనం అవుతుంది.

ఏ విధంగా అయితే కుక్క, సింహం మరణించాయో! ఏనుగు కూడా తనను తానే చూసుకొని వేరే ఏనుగు అనుకుంటూ నాశనం అవుతుంది.

ఇక్కడ మనం గమనించినట్లయితే కుక్క కానీ, సింహం కానీ, ఏనుగు కానీ ఇవన్నీ జంతువులు. జంతువులకు తాము దేహము, ఆత్మ అన్న జ్ఞానం లేదు. అందుచేత తనను తాను చూసుకుంటూ ఆ ప్రతిబింబం వేరే అనుకుంటూ దానిని చంపాలనుకుంటూ తాను మరణిస్తుంది. జంతువులు అలా మరణిస్తున్నాయి అంటే సహజం. కానీ బుద్ధి ఉన్న మానవుడు, జ్ఞానం కలిగిన మానవుడు ఇతరులతో దెబ్బలాడుతున్నాడు అంటే! శత్రువుగా భావిస్తున్నాడు అంటే! వాడిని నాశనం చేయాలి అని యుద్ధాలు చేస్తున్నాడు అంటే! ఎంత

అజ్ఞానమో చూడండి.

మనమంతా కూడా ఒక పూర్ణాత్మలోంచి విడివడినటువంటి అంశలం. మనం ఒక్కరమే కాదు. ఆ పూర్ణాత్మ ఎన్నో అంశాత్మలను సష్టిస్తుంది. ఈ అంశాత్మలన్నీ ఎక్కడి నుంచి వచ్చాయి? ఒక్కటే పూర్ణాత్మ నుంచి వచ్చాయి. పత్రిగారు "ఒక పూర్ణాత్మ కాని, మూలాత్మ కాని తమ నుంచి అంశాత్మలను వర్షంలా సష్టిస్తూనే ఉంటాయన్నారు.

మరి పూర్ణాత్మ నుంచి విడువడినటువంటి అంశాత్మలన్నీ ఒక్కటే కదా?

మీరు సముద్రంలో గ్లాస్ తో నీరు పట్టారు, మళ్ళీ ఇంకో గ్లాస్ తో నీరు పట్టారు. అలాగే మీరు ఎన్ని గ్లాసులతో నీరు పట్టినా అన్ని గ్లాసుల్లో వున్న నీరు ఒక్కటే కదా? ఇది ఎంత అవగాహన కలిగితే మీకు అంత బాగా నిర్ధారణ అవుతుంది. అలాగే ఈ అంశాత్మలన్ని ఒక్కటే. వాటి లక్ష్యం ఒకటే. అలా పూర్ణాత్మ వాటికి లక్ష్యం నిర్దేశించిన తరువాత రకరకాల శరీరాలలో ప్రవేశపెట్టడం జరుగుతుంది.

ఆ శరీరాలు ఆకారాలు వేరుగా ఉంటాయి. ఒకరు స్త్రీ, ఒకరు పురుషుడు, ఒకరు బాలుడు, మరొకరు ముసలివారు ఇలా రకరకాలుగా ఉంటారు. ఒకరు పనివాడు, ఒకరు ధనవంతుడు, ఒకడు రాజు, ఒకరు బంటు, ఆఫీసర్, జవాను, కానీ అన్నింటిలో ఉన్న ఆత్మ ఒక్కటే. చూడటానికి వేరు వేరు ఆకారాలు. కానీ వారి ప్రవర్తన, పనులు చూస్తే రకరకాలుగా ఉంటుంది. మరి అంతా ఒక్కటే ఎలా అవుతారు? అని అనుకుంటారు. అందుకే నేను వేరు, వాళ్ళు వేరు అనుకుంటూ వాళ్ళకంటే నేనే గొప్పగా ఉండాలి, ధనవంతుడుగా ఉండాలి. వాళ్ళు ఏమైపోతే నాకేంటి అని భావిస్తూ గొడవలు పడుతూ ఉంటారు.

ఇంకొక ఉదాహరణ ఏమిటంటే బంగారం వస్తువులు రకరకాల

ఆకారంతో ఉంటాయి. గాజులు, గొలుసు, నక్లేసు, దిద్దులు, వంకీలు, వడ్డాణాలు. వాటి ఆకారాలు వేరు, పేర్లు వేరు, వాటి ఉపయోగాలు వేరు. కానీ ఇవన్నీ బంగారం నుంచే వచ్చాయి. అన్నింటినీ కరిగిస్తే చివరికి వచ్చేది బంగారమే. కానీ బంగారంతో రకరకాల వస్తువులు చేయడం వల్ల వేరువేరు అని భావిస్తూ ఉంటారు.

అలాగే పూర్ణాత్మ అంటే భగవంతుడు నుంచి ఉద్భవించిన ఈ అంశాత్మలన్నీ ఒక్కటే. మానవులు అంటే అంశాత్మలు రకరకాల అనుభవాల కోసం రకరకాల జన్మలు తీసుకుంటారు. అందుచేత పనులు, ప్రవర్తన, మాటలు అన్నీ తేడాగా ఉంటాయి. అందుచేత వేరు వేరు అనుకుంటారు. ఎన్ని రకాల వస్తువులు ఉన్నా బంగారం ఒక్కటే. ఎన్ని రకాల మానవులున్నా అంతా ఒక్కటే, అంతా భగవంతుడే.

అలాగే వస్త్రాలు తీసుకున్నా రకరకాలుగా ఉంటాయి. చీరలు, జాకెట్లు, ఫాంట్సు, షర్ట్స్ లాంటివి. వాటి ఉపయోగాలు వేరుగా ఉంటాయి కానీ అన్ని నూలు నుంచే వచ్చాయి. అలాగే మట్టితో తయారు చేసిన కుండలు, గిన్నెలు, కూజాలు ఇలా ఎన్నో ఉన్నాయి. పేర్లు వేరు, ఉపయోగాలు వేరు కానీ అన్ని మట్టి నుంచే వచ్చాయి.

కబీర్ ఏం చెప్తున్నారంటే మానవులు ఈ ఆత్మతత్వం తెలియక నా పిల్లలు, నా సంసారం, నా బాధ్యత అనుకుంటూ ఆ మాయలో పడి దుఃఖంలో జీవిస్తున్నారు. ఆయన ఎంత అద్భుతంగా చెప్పారు ఇక్కడ విచిత్రం ఏమిటంటే జంతువులకు జ్ఞానం లేదు కాబట్టి అలా భావించవచ్చు, కానీ మానవుడు కూడా అలాగే భావిస్తున్నాడు. అంతా ఒక్కటే అయినా కూడా ఎన్నో భేద భావాలు ఉన్నాయి. కులాలు వేరు, కుటుంబాలు వేరు, ప్రాంతాలు వేరు, మతాలు వేరు, దేశాలు వేరు అంటారు. ఇది అజ్ఞానం, అజ్ఞానంలో ఉంటే దుఃఖం తప్పదు. నేను ఆత్మను అని అవగాహన చేసుకున్నప్పుడు నీకు సగం

దుఃఖం అక్కడే పోతుంది. నేనెప్పుడూ చెబుతూ ఉంటాను. మీకున్న సగం దుఃఖం నేను ఆత్మ అన్న అవగాహన కలిగినప్పుడు పోతుం అనరి. నేను ఆత్మ అని అర్థమైనప్పుడు దేహం నేను కాదు అనే కదా అర్థం.

సహజంగా నీ భార్య కానీ, భర్త కానీ తిట్టారు అనుకోండి! సాధారణంగా తిడితే ఏం చేస్తారు? నన్ను అనవసరంగా ఎందుకు తిట్టావు? అసలు నన్ను తిట్టవలసిన పనేముంది అని పెద్ద దెబ్బలాట జరుగుతుంది. భర్త తిడితే తిరిగి తిట్టకుండా ఈవిడకు శాంతి వుండదు. అదే భార్య తిడితే ఆవిడని అనకుండా భర్తకి శాంతి వుండదు. ఆవిడ ఒకటంటే, వీడు నాలుగు అంటాడు. పోనీ వీడు ఊరుకుంటాడా? మళ్ళీ పది అంటాడు. మరి ఆవిడ ఊరుకుంటుందా? అంటే ఊరుకోదు.

చూసుకోండి ఏ సంసారం చూసినా ఇంతే. కానీ ఆత్మ అన్న అవగాహన ఉన్నప్పుడు భర్త తిట్టినా, భార్య తిట్టినా నవ్వుకుంటారు. కారణం శరీరం తాను కానప్పుడు, దానికున్న పేరు తాను కాదు. అంటే వాడు నన్ను తిట్టలేదు కదా? తిట్టనప్పుడు ఎందుకు రియాక్ట్ అవడం అనుకంటారు.

అందుచేత జ్ఞానం పొందితే, నేను ఆత్మ అన్నది అర్థమైతే దుఃఖం ఉండదు. ఎవరైనా చనిపోయారు అనుకోండి మామూలుగా అయితే ఏడుస్తారు కానీ జ్ఞానం ఉన్నవాడు అతను ఆత్మ కదా, ఆత్మకు చావు లేదు అని చెప్పి దుఃఖించరు. అలా అన్ని విషయాల్లో కూడా నువ్వు ఆత్మ అన్న విషయం తెలుసుకుంటే సగం దుఃఖం అక్కడే పోతుంది. కొంచెం అవగాహన పెరిగితే మెల్లిగా పూర్తిగా దుఃఖం నుంచి బయటపడతారు.

అవగాహన లేకే జంతువులు జీవితాన్ని నాశనం చేసుకున్నాయి. ఆ అవగాహన లేకపోతే మానవుల జీవితాలు కూడా దుఃఖమయమవుతాయని కబీర్ చెప్తున్నారు.

## పిరమిడ్ మాస్టర్ల 18 ఆదర్శ సూత్రాలు

1. సరియైన ధ్యానం అంటే “ఆనాపానసతి” ధ్యానం చేయడం, అందరి చేతా చేయించడం.
2. సరియైన ఆధ్యాత్మిక పుస్తకాలను చదవడం; వాటినే, అందరిచేతా, చదివించడం.
3. ధ్యానానుభవాలనూ, పుస్తక జ్ఞానాన్నీ విధిగా అందరూ, పరస్పరం, పంచుకోవడం.
4. విధిగా పౌర్ణిమ ధ్యానం చేయడం ; అందరిచేతా పౌర్ణమి ధ్యానాన్ని చేయించడం.
5. వీలయినంత మౌనం పాటించడం.
6. వీలయినప్పుడల్లా పిరమిడ్ శక్తిని ఉపయోగించుకోవడం.
7. మందులనూ, డాక్టర్లనూ మర్చిపోండి! స్వీయ ధ్యాన శక్తితోనే, ఎవరిని వారే స్వస్థత పరచుకోవాలి.
8. మాంసాహారం ముట్టకండి! కోడిగ్రుడ్లు సైతం నిషిద్ధం! శాఖాహారంలోనూ పరిమిత ఆహారమే యుక్తం.
9. ప్రకృతితో సహజీవనం నెరపుతూ వుండాలి; అడవుల్లో, వనసీమల్లో విహారయాత్రలు, ట్రెక్కింగ్ లు అధికంగా చేస్తూండాలి.
10. ఆధ్యాత్మికతలో ప్రత్యేక వేషధారణ, నామధారణలు లేవు! నామాలు, బొట్లు తదితరాలు ససేమిరా వుండకూడదు!
11. చిన్నప్పటి నుంచే పిల్లలకు ధ్యాన శిక్షణ ఇవ్వడం.
12. ఎవ్వరూ శిష్యులుగా వుండకూడదు.... అందరూ మాస్టర్లుగానే విరాజిల్లాలి.
13. ధ్యాన శిక్షణలో ‘డబ్బు ఇచ్చి పుచ్చుకోవడాలు’ అన్నది ఏ మాత్రం లేకపోవడం.
14. విగ్రహారాధన కాదు! ఆత్మ ఆరాధనే ముక్తికి మార్గం! జీవించి వున్న మాస్టర్లనూ పూజించకూడదు.
15. ఎవరి సమస్యలను వారే, తమ తమ స్వీయ ఆత్మశక్తిని ఉపయోగించి పరిష్కరించుకోవడం.
16. గృహస్థులుగా వుంటూనే, ఎవరి పనులు వారు చూసుకుంటూనే, జీవన్ముక్తిని సాధించడం.
17. అన్ని గ్రామాల లోనూ, అన్ని పట్టణాలలోనూ విధిగా పిరమిడ్ ధ్యానకేంద్రాలు నెలకొల్పడం.
18. పిరమిడ్ మాస్టర్లందరూ తమ తమ ధ్యానానుభవాలను గ్రంథరూపం చేసి విధిగా ప్రచురించాలి.

# Tatavarthy Raghavarao Sir Books in English

| | | |
|---|---|---|
| 1. | Life Science (Part-I) | Rs.120 |
| 2. | Why is Guiding Not Meditation ? | Rs.100 |
| 3. | Which is the right meditation ? | Rs.100 |
| 4. | Die before death! | Rs.120 |
| 5. | The Law of Karma | Rs.100 |
| 6. | Losses caused by Desires | Rs.100 |
| 7. | What is Meditation? | Rs.80 |
| 8. | True Path | Rs.80 |
| 9. | Why soul-knowledge | Rs.70 |
| 10. | What comes after death ? | Rs.70 |
| 11. | Learnings through the male and female births | Rs.70 |
| 12. | Who are Soul-murderes? | Rs.70 |
| 13. | How to improve Financial Status ? | Rs.60 |
| 14. | Wisdom is attained only through Meditation | Rs.60 |
| 15. | What is Intention? | Rs.50 |
| 16. | Why is this life? | Rs.50 |
| 17. | Shankaracharya's Jagrata panchakam | Rs.50 |
| 18. | Vegetarian Food Is Human Food | Rs.50 |
| 19. | Brahman means? | Rs.50 |
| 20. | Meditation for the Development of Students | Rs.40 |
| 21. | Non violence and vegetarianism | Rs.40 |

| | |
|---|---|
| REBIRTH (Tatavarthy Rajya Lakshmi) | Rs.150 |
| What is Ignorance (Avidya) ? | Rs.70 |

# తోటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) సత్యమార్గం - రూ.160/-
5) ధ్యాన శక్తి - రూ.130/-
6) ధ్యాన శాస్త్రం - రూ.130/-
7) ఆత్మ శాస్త్రం - రూ.120/-
8) మరణించకముందే మరణించాలి - రూ.130/-
9) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం- రూ.120/-
10) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
11) గీతాసందేశం - రూ.120/-
12) ఉపమాన ధ్యాన సందేశాలు -రూ.110/-
13) జీవిత సూక్ష్మాలు - రూ.100/-
14) భగవంతుడంటే - రూ.100/-
15) తెలుసుకోండి - రూ.100/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే కలిగే లాభాలు- రూ.100/-
18) పత్రీజీ చెప్పిన శ్వాస మీద ధ్యాసా? పత్రీజీ చేయించిన మ్యూజిక్ మీద ధ్యాసా? ఏది సరైన ధ్యానం? - రూ.100/-
19) కోరికల వల్ల నష్టాలు - రూ.100/-
20) శంకరాచార్యుల వారి జ్ఞాన సందేశాలు- రూ.100
21) కఠోపనిషత్తు - రూ.90/-
22) ఉపమాన జ్ఞాన సందేశాలు-రూ.90/-
23) కర్మ సిద్ధాంతం - రూ.80/-
24) ధ్యానమంటే ? - రూ.80/-
25) త్రివిధాలు - రూ.80/-
26) ఉత్తమ పురుషుడు - రూ.80/-
27) శాస్త్రాల అర్థం- అంతరార్థం - రూ.70/-
28) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
29) జ్ఞాన జ్యోతి - రూ.70/-
30) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
31) మరణం తర్వాత కూడా వచ్చేవి - రూ.70/-
32) షిరిడీ సాయి సందేశాలు - రూ.70/-
33) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య- రూ.70/-
34) బుద్ధుని సందేశాలు - రూ.70/-
35) భూతదయే దైవత్వం - రూ.70/-
36) ఆత్మహంతకులంటే ఎవరు?- రూ.70/-
37) స్త్రీ జన్మల్లో నేర్చుకునేవి, పురుష జన్మల్లో నేర్చుకునేవి - రూ.70/-
38) ధర్మ సూక్ష్మాలు - రూ.70/-
39) ఆశ్చర్యకరమైన విషయాలు -రూ.70/-
40) మానవునిలోని చెడు -రూ.70/-
41) మేడమ్ బ్లావెట్స్కీ సందేశాలు -రూ.70/-
42) కబీరు సందేశాలు-1 -రూ.70/-
43) కబీరు సందేశాలు-2 -రూ.60/-
44) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
45) బ్రహ్మజ్ఞానం - రూ.60/-
46) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
47) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
48) అతీంద్రియ శక్తులు - రూ.60/-
49) ఆలోచించండి - రూ.60/-
50) నిర్వాణ మార్గం - రూ.60/-
51) ధ్యానులకు సూచనలు - రూ.60/-
52) యోగీశ్వరుల సందేశాలు - రూ.60/-
53) మాస్టర్‌గా ఎదగాలంటే? -రూ.50/-
54) భగవంతుని ఇష్టులవ్వాలంటే-రూ.50/-
55) సంకల్పమంటే? - రూ.50/-
56) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
57) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
58) మూడురకాల భవిష్యత్తులు -రూ.50/-
59) అరిహంత్ - రూ.50/-
60) మూడురకాల జీవితాలు -రూ.40/-
61) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.40/-
62) ఛాంపియన్ అవ్వాలంటే? -రూ.40/-
63) బ్రహ్మం అంటే? -రూ.40/-
64) శంకరాచార్యుల వారి జాగ్రత పంచకం -రూ.40/-
65) శంకరాచార్యుల వారి నిర్వాణ షట్కం -రూ.40/-
66) మహాత్ముల సందేశాలు - రూ.40/-
67) సత్యం - రూ.40/-
68) చక్రాలు - రూ.40/-
69) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
70) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
71) మౌన ధ్యానం - రూ.40/-
72) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? -రూ.20/-
73) శాకాహారమే మానవాహారం - రూ.15/-
74) అహింస మరియు శాఖాహారం- రూ.15/-



”ఆత్మ తత్వాన్ని తెలుసుకోకుండా జ్ఞానం గురించి కోటి కథలు తెలుసుకున్న ప్రయోజనం లేదు.  సూర్యుడు ఉదయించకుండా నక్షత్రాలు చీకటిని పారద్రోలలేవు కదా.”

“గురువుకు కోటి కోటి ప్రణామాలు చేయి, ఎందుచేతనంటే కీటకానికి తుమ్మెద గురించి తెలియదు.  అయినా సరే తుమ్మెద కీటకాన్ని తనలా చేస్తుంది. అలాగే గురువు కూడా శిష్యుడుని తనంతటి వాడుగా చేస్తాడు.”

“శిష్యుని మనస్సులో ఉన్న ప్రీతినీ, ఆర్తినీ అంటే తపనని గమనించి గురువు ఉపదేశం చేస్తాడు అంటే సలహాలు ఇస్తాడు, అందుచేత గురువు సమక్షంలో ఎప్పుడూ విముఖంగా ఉండకు”

“గురువు కృప వలన ఏ జీవుడైతే... అంటే మానవుడు, ముందే మరణిస్తున్నాడో అతనికి మరణం అనేది తీయటి అనుభూతి అంటే మరణం అన్నది దుఃఖం కాదు”.

రూ.60/-

- బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు

**తటవర్తి వీరరాఘవరావు, రాజ్యలక్ష్మిగార్ల పుస్తకములు**
**వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొనుటకు**
**ఈ QR codesను google lens లో స్కాన్ చేయండి.**

| Telugu Books | English Books | Hindi Books | Kannada Books | Tamil Books |
|---|---|---|---|---|